# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 31, మే, 2023 | 16 పేజీలు




## ప్రగతిని చాటేలా జిల్లాలో పండుగ వాతావరణం ఉండాలి



16లో.. స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్


# చెరువు శిఖం కబ్జా



2 లో..

ప్రభాతవార్తప్రతినిధి- వరంగల్: ప్రభుత్వభూమి కనిపిస్తే చాలు భూ బకాసురులు దర్జాగా పాగా వేస్తున్నారు. సాంకేతిక వ్యవస్థతో ప్రభుత్వ భూములు ఎక్కడ ఉన్నాయో కనిపెట్టి అదును చూసి ఆక్రమించేస్తున్నారు.

- ప్రభుత్వభూములపై కన్నేసిన భూ బకాసురులు
- అదును చూసి యదేచ్ఛగా కబ్జా
- సర్వేయర్లు, తహసీల్దార్లు కుమ్మక్కు
- రియల్టర్లకు దారాదత్తం, ప్రభుత్వానికి పంగనామాలు





2 లో..

# పోడుపట్టాలు @1.64లక్షలు

ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్

రాష్ట్ర ప్రభుత్వం పోడు పట్టాలు ఇస్తామని 2018లో చెప్పినప్పటికీ అమలు చెయ్యలేదు. ప్రతిపక్షాల నుండి స్వపక్షం నుండి కూడా ఒత్తిడి పెరగటంతో చివరకు జూన్‌లో పోడు పట్టాలు ఇస్తామని చెప్పడంతో పాటు ఏఏ జిల్లాలో ఎంతమందికి ఎన్ని ఎకరాలు పంపిణీ చేసేది కూడా ప్రకటించింది. 26 జిల్లాల్లోని లక్షా 15వేల 12మంది పోడు రైతులకు నాలుగు లక్షల 5 వేల 601 ఎకరాల పోడుపై గిరిజనులకు హక్కుపత్రాలు ఇస్తామని, ఆ వివరాలను కూడా ప్రకటించిన విషయం విధితమే.



వివరాలు 2 లో..

# కూలీల డబ్బులు గోల్‌మాల్!

మేడారం, ప్రభాతవార్త : గడిచిన 15 రోజులుగా తునికాకు సేకరించిన కూలీలకు డబ్బులు ఇవ్వకుండా గోల్ మాల్ చేసినట్లేనా అని ఆకు సేకరించిన కూలీలు ఇటు కాంట్రాక్టర్‌లను అటు ఫారెస్టు అధికారులను ప్రశ్నిస్తున్నారు. గడిచిన 15 రోజులుగా అడవిలో తిరిగి చెట్టు, పుట్ట అనకొండ ఖాయ కష్టం చేసి తునికాకు సేకరించి కాంట్రాక్టర్‌లకు అమ్ముకున్నారు. ఆ డబ్బులు ఇప్పటికి ఇవ్వగపోగా అన్యాయం చేశారని కూలీలు ఆరోపిస్తున్నారు.

- ఇప్పటికీ రాని ఆకు సేకరణ డబ్బులు
- అటవీ శాఖ అధికారులు కూడా కుమ్మక్కయ్యారా ..?
- ఏజెన్సీలో ప్రైవేటుగా డబ్బులిచ్చి ఆకు సేకరణ
- ఒక్కొక్క కూలీకి 15 రోజులుగా మూడు రోజుల డబ్బులు
- మిగతా డబ్బు సంగతి అంతేనా?
- లబోదిబోమంటున్న తునికాకు కూలీలు

## మొదటిడోస్ ఇంజిక్షన్ ఇచ్చిన బాలుడు మృతి



16లో..

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త: ఆ బాలుడు జన్మించి సుమారు 45రోజులు. ఆ క్రమంలోనే వైద్యసిబ్బంది పుట్టిన 46రోజులకు బాలునికి మొదటిడోస్ ఇంజిక్షన్ ఇవ్వగా మృతిచెందిన సంఘటన మండలంలోని మాధాపురం గ్రామశివారు తూర్పతండా గ్రామపంచాయతీలో మంగళవారం చోటుచేసుకుంది.







# చెరువు శిఖం కబ్జా



(మొదటి పేజీ తరువాయి..)

అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నేతల అండదండలతో విక్రయాలు చేసుకొని జేబులు నింపుకుంటున్నారు. కొన్ని చోట్ల తమ స్థలాల్లోకి కలిపేసుకుంటున్నారు. ఇది వరంగల్ జిల్లాలోని నెక్కొండ మండలం చంద్రుగొండ శివారులో కోట్లాది రూపాయల విలువైన స్థలాలను ఓ ప్రజాప్రతినిధి కబ్జా చేశాడు. ప్రభుత్వ స్థలాలకు ఎలాంటి కంచె ఏర్పాటు చేయకపోవడం ఉన్నతాధికారుల్లో చిత్తశుద్ధి కరువవ్వడం స్వార్థ్య పరులకు కలిసి వస్తుంది. ఆక్రమాల పర్వంలో కంచె చేనుమేసిందన్న చందంగా అధికారుల ప్రోత్సహం ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంత మంది పలుకుబడి గల బడాబాబులు తమకున్న రాజకీయ అండదండలతో చెరువు శిఖాన్ని కబ్జాల పర్వాన్ని యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. నిబంధనల ప్రకారం చెరువులకు సంబందించిన ఎఫ్‌టిఎల్ పరిధిలో ఆక్రమణలు చేపడితే వారిపై క్రిమినెల్ కేసు పెట్టాల్సి ఉంటుంది. కొంత మంది అధికారులు నిర్లక్ష్యం, మామూళ్ల వ్యవహారంతో ఈ తతంగమంతా బహిరంగగానే కొనసాగుతున్నప్పటికి చర్యలు తీసుకునే నాధుడు కరువయ్యాడనే ఆరోపణలు ఉన్నాయి. వరంగల్ జిల్లా వ్యాప్తంగా బహుళ ప్రయోజనాల కోసం ప్రతి గ్రామంలో చెరువులను నిర్మించారు. ఈ చెరువులతో సాగునీరు, భూగర్భ జలాలు పెంపు లక్ష్యంతో నిర్వహించారు. క్రమంగా పట్టణ ప్రాంతంలోని చెరువు భూముల పరిధిలో సాగు విసీర్ణం తగ్గిపోవడం, విసార్ట్‌ల పేరుతో చెరువుల అక్రమణ పర్వంపై ప్రభుత్వ అధికారులను కాపాడేందుకు కలెక్టర్ బాధ్యత తీసుకోవాలని నెక్కొండ మండలంలోని చంద్రుగొండ ప్రజలు వేడుకుంటున్నారు. సర్కారు భూమి, కబ్జాపై నెక్కొండ మండలం వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.

### సర్వే నెంబర్ 675 కబ్జా పట్టించుకునే నాథుడే లేడా...

ప్రభుత్వ భూములలో ఓ ప్రజాప్రతినిధి చెరువు శిఖాన్ని కబ్జా చేసి నెక్కొండ మండలంలోని చంద్రుగొండ శివారులో గల 675 సర్వే నెంబర్‌లో గల చెరువు శిఖాన్ని కబ్జా చేసి బహిరంగంగానే ప్రొక్లేయిన్ల సహాయంతో మట్టి తవ్వకాలు చేసి చెరువుకు అడ్డంగా మట్టిపోసి పూడ్చుతుంటే కూతవేటు దూరంలో ఉన్న తహసీల్దార్ పట్టించుకున్న పాపాన పోలేదు. ఇరిగేషన్ శాఖ అధికారుల దృష్టిలో గల ప్రభుత్వ భూమి కబ్జా గురైందని ఆ ప్రజాప్రతినిధి బయపడి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంలో వెనుకాడుతున్నాడు.

### సర్వేయర్లు... తహసీల్దార్ కుమ్మక్కు...?

నెక్కొండ మండల వ్యాప్తంగా ప్రభుత్వ భూములు, చెరువు శిఖాలు కబ్జాల పర్వానికి దారితీసినా తహసీల్దార్ మాత్రం పట్టించుకునే పాపాన పోలేదు. వరంగల్ జిల్లాకు పర్వతగిరిక సంబందించిన ఓ ప్రజాప్రతినిధి చెరువు శిఖాన్ని కబ్జా చేసిన సమాచారం ముందుగానే ఆనోట ఈనోట తహసీల్దార్‌కు చేరింది. నేటి వరకు తహసీల్దార్ ప్రభుత్వ భూమి కబ్జాపై స్పందించకుండా చర్యలు తీసుకోవడంలో జాప్యం ఎందుకని మండల ప్రజలు తహసీల్దార్‌పై మండిపడుతున్నారు. ఓ వైపు సర్వేయర్ సర్వే చేయడంలో కొన్ని ప్రాంతాలలో మామూళ్లకు కుమ్మక్కై ప్రతినిధులకు ఫేవర్‌గా రిపోర్టు ఇవ్వడంలో నెక్కొండ సర్వేయర్ జిల్లా వ్యాప్తంగా ముందు వరుసలో ఉంటాడు. పైసలు ఇస్తే చాలు ఎటువంటి భూమి అయినా పట్టా భూమిలో ఉందని తేల్చి చెప్పడంలో ఈ సర్వేయర్ దిట్టగా మారాడు. ఈ సర్వేయర్‌పై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని రెవిన్యూశాఖ అధికారులు కూడా వీరిలో పాలుపంచుకోవడం గమనార్హంగా మారింది.

### జిల్లా కలెక్టర్‌కు బాధ్యత లేదా...?

చంద్రుగొండ శివారు సర్వే నెంబర్ 675 నెక్కొండ మండల వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారి భూ బకాసురులకు ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు వంతపాడుతూ భూములను దారాదత్తం చేస్తున్నా పరిస్థితిని పట్టించుకొని తక్షణ చర్యలు చేపట్టి ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన కలెక్టర్ చెరువుశిఖం ప్రభుత్వ భూమిని ఏకంగా తహసీల్దారే ప్రధానపాత్ర వహిస్తూ దారత్తం చేస్తున్న క్రమంలో అసలు కలెక్టర్ ఏం చేస్తున్నారు. తహసీల్దార్‌పై, సర్వేయర్‌పై చేపట్టిన చర్యలేవి, భూములను కాపాడాల్సిన బాధ్యత కలెక్టర్ కు లేదా అని మండల ప్రజలు, చెరువు శిఖం శివారు రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా కలెక్టర్, ఉన్నతాధికారులు వెంటనే భూబకాసురులను, తహసీల్దార్‌పై, సర్వేయర్‌పై చర్యలు చేపట్టి చెరువుశిఖం భూమిని కాపాడి రైతులకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.









# కూలీల డబ్బులు గోల్‌మాల్!

(మొదటి పేజీ తరువాయి..)

ఏదో మొక్కుబడిగా మూడు రోజులు డబ్బులు మాత్రమే చెల్లించి అటవీ శాఖ అధికారులు తునికాకు కాంట్రాక్టర్‌లు చేతులు దులుపుకున్నారని విమర్శలు వస్తున్నాయి. పొట్టకూటి కోసం తునికాకు సేకరించి విక్రయిస్తే ఒక్కొక్కరికి రూ.22వేలు రావాల్సి ఉండగా రూ.6వేలు మాత్రమే ఇచ్చి మిగతా డబ్బులు తరువాత చూద్దామన్నట్లు తెలిపారని కూలీలు అంటున్నారు. ఇదిలా ఉండగా ఆకు సేకరణకు గాను కూలీలకు రావాల్సిన డబ్బులన్ని ప్రభుత్వం ముందుగానే అటవీ శాఖ ద్వారా విడుదల చేశారని ఈ విషయం ఎవరికి తెలియకుండా ఫారెస్టు అధికారులు మళ్ళగులాలు పడుతున్నారని విమర్శలు వస్తున్నాయి. ఏదో రకంగా మూడు రోజులకు సేకరించిన డబ్బులకు మాత్రమే కాంట్రాక్టర్‌లను పిలిచి అటవీ శాఖ అధికారులు అప్పగించినట్లు తెలుస్తుందంటున్నారు. ఈ విషయం ఎక్కడ బయట పడితే కూలీలు నిలదీస్తారోనని ఆ మూడు రోజుల డబ్బులను కూడా గ్రామాల వారీగా కూలీలకు రహస్యంగా ఇచ్చినట్లు తెలుస్తుంది. మిగతా డబ్బులను కూలీల ఖాతాలో బ్యాంకులో వేస్తామని అన్నట్లుగా కూలీలు చెపుతున్నారు. మిగతా డబ్బులు వచ్చేది .. రానిది ఆ దేవుడికే తెలుసునని అంటున్నారు. ఇదిలా ఉండగా తునికాకు ఆలస్యంగా సేకరణ కావడంతో అటవీలో చాలా తునికి చెట్లు ముదిరిపోవడంతో తునికాకు కూడా ముదిరిందంటున్నారు. కొన్ని గ్రామాలలో ఆయా మండలాల వ్యాప్తంగా తునికాకును డబ్బులు నగదు రూపంలో ఇచ్చి యాభ్బై ఆకుల కట్టకు రూ.3ల చొప్పున చెల్లించి గుట్టుచప్పుడు కాకుండా తునికాకు కాంట్రాక్టర్‌లు ప్రైవేటుగా కళ్ళాలను ఏర్పాటు చేసి ఆకు సేకరించినట్లు తెలుస్తుందంటున్నారు. ఈ విషయం మాత్రం బయట తెలియకూడదని అటవీ శాఖ అధికారులు మల్లగుళ్ళాలు పడినట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా కూలీలకు కావాల్సిన డబ్బులను రెండు, మూడు రోజుల్లో ఇవ్వకుంటే తునికాకు బస్తాలను గ్రామాల నుండి తీసుకెళ్ళనివ్వమని అడ్డుకుంటామని పలు గ్రామాల కూలీలు, ప్రజాప్రతినిధులు హెచ్చరిస్తున్నారు.

## దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి



రాయపర్తి, మే 30, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం రాయపర్తి మండల తహసీల్దార్ కార్యాలయంలో మండల ప్రజా ప్రతినిధులు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు పది సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి పనులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు, గ్రామాలలో ప్రజలకు తెలిసే విధంగా కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, రైతుబందు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, రాయపర్తి తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎంపిడివో జి.కిషన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ అనూష, మండల వ్యవసాయ అధికారి వీరభద్రం, ఎంపివో రామ్మోహన్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు గారే నర్సయ్య, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, కోదాటి దయాకర్‌రావు, గజావెల్లి అనంత ప్రసాద్, చిన్నాల తారశ్రీ, రాజబాబు, చిన్నాల వనజ లక్ష్మి నారాయణ, చెడుపాక కుమార్, కుంచారపు హరినాథ్, మాంజ్యానాయక్, హనుమానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మొదటిడోస్ ఇంజక్షన్ ఇచ్చిన బాలుడు మృతి

(మొదటి పేజీ తరువాయి..)

స్థానికులు, వైద్యసిబ్బంది తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. తూర్పుతండాకు చెందిన ఆంగోతు మీర, శ్రీనివాస్ దంపతులకు గత 46రోజుల క్రితం బాబు జన్మించాడు.

అయితే ఆ గ్రామానికి చెందిన ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ప్రభుత్వ నిబందనల ప్రకారం మొదటిడోస్ ఇంజక్షన్ ఇవ్వాల్సి ఉండగా శనివారం 27న బాబుకు ఇంజక్షన్ ఇవ్వగా ఆ రోజుతోపాటు మరుసటి రోజు ఆదివారం ఎలాంటి ప్రమాదం జరుగలేదు. సోమవారం బాబుకు కుటుంబ సభ్యులు స్నానం చేపించే క్రమంలో ఏం జరిగిందేమో గాని ఉలుకుపలుకు లేకపోవడంతో ఈ విషయాన్ని గమనించిన వారు వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మంగళవారం విషయం తెలుసుకున్న మల్యాల ప్రాథమిక వైద్యాధికారి విజయ్‌కుమార్ తన సిబ్బందితో కలసి అక్కడకు వెళ్లి బాలుడు మృతిచెందిన సంఘటనపై విచారణ చేపట్టడం జరిగిందని సంబందిత నివేదికను ఉన్నత వైద్యాధికారులకు పంపించడం జరుగుతుందని తెలిపారు.

# పోడుపట్టాలు 1.64లక్షలు

(మొదటి పేజీ తరువాయి..)

ఇందులో ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే లక్షా 6వేల 471 ఎకరాల భూమిని 39వేల 537మంది పోడురైతులకు పట్టాలు అందచేస్తారు. ఈ పోడు పంపిణికి సంబంధించి 2006లోపు తీసుకున్నారా.. లేదంటే 2016వరకు పోడుసాగులో ఉన్న వారిని పరిగణలోకి తీసుకుని పంపిణీ చేస్తున్నారా అనేది తెలియదు. గాని ప్రభుత్వం భద్రాద్రి కొత్తగూడెం జిల్లామొదటి స్థానం అంటే అత్యధికంగా అంటే లక్షా51వేల 195ఎకరాలను 50వేల 595మంది పోడురైతులకు, రెండవస్థానం మహబూబాబాద్ జిల్లాలో 70వేల 434 ఎకరాలు 24వేల 972మంది పోడు రైతులకు పట్టాలు ఇస్తారు. మూడవ స్థానం కొమరం భీం అసిఫాబాద్ జిల్లాలో 44వేల 750 ఎకరాలు 15వేల 254మంది రైతులకు పంపిణి చేస్తారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో మహబూబాబాద్ జిల్లాలో24వేల 972మంది గిరిజన రైతులకు 70వేల 434ఎకరాలకు సంబంధించి పట్టాలు ఇస్తారు. ములుగు జిల్లాలో 7వేల 654మంది రైతులకు 18వేల 869 ఎకరాలను కేటాయించారు. వరంగల్ జిల్లాలో 3వేల 654మంది కి 8వేల 366 ఎకరాలకు పట్టాలు ఇస్తారు. జయశంకర్ భూపాల్‌పల్లి జిల్లాలో 3వేల 428మంది రైతులకు 8వేల 537 ఎకరాలకు హక్కుపత్రాలు ఇస్తారు. హన్మకొండ జిల్లాలో 70మందికి 65ఎకరాలు పంపిణి చేస్తారు ఉమ్మడి జిల్లాలో జనగామ జిల్లాకుమాత్రం ఎవ్వరి హక్కుపత్రాలు ఇవ్వడంలేదు. హక్కుపత్రాల కోసం గిరిజన రైతులు ఎదురుచూస్తున్నారు. పట్టా చేతికి వస్తే రైతుబంధు వస్తుందని అట్లనే బ్యాంకులో రుణాలు తీసుకోవచ్చుననే గంపెడు అశతో ఉన్నారు. ప్రభుత్వమైతే రాష్ట్రంలో ఏఏజిల్లాలో ఎన్ని ఎకరాలు ఎంతమంది పోడు రైతుల వివరాలను ప్రకటించింది కాని హక్కుపత్రాలు అనుకున్న సమంలోనే ఇస్తారోలేదో చూడాలి.

# గణేష్‌వాడలో చైన్‌స్నాచర్ల హల్‌చల్

- ప్రతిఘటించిన మహిళ
- చేతిని గాయపరిచిన దుండగలు



**జనగామ, మే30 ప్రభాతవార్త :** జనగామ జిల్లాకేంద్రంలో రోజురోజుకు దొంగలు ఎక్కడో ఒక చోట చోరీలకు పాల్పడుతు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. దొంగలు రాత్రిల్లు చోరీలకు పాల్పడుతుండగా చైన్‌స్నాచర్స్ పగటిపూటనే ప్రజల మీదపడి దోచుకెల్లుతున్నారు. దీంతో ప్రజలు ఎంతోకష్టపడి పోగుచేసుకున్న సొమ్ము, బంగారం దొంగలపాలు కావడంతో లబోదిబోమంటున్నారు. దొంగలకు రాత్రి, పొద్దున అనే తేడా లేకుండానే మహిళ ఒంటరిగా కనపడితేచాలు సొమ్ము దోచుకెల్లుతున్న సంఘటనలు పరిపాటిగా జరుగుతున్నాయి. ఇలాంటి సంఘటనే మంగళవారం ఉదయం జనగామ జిల్లాకేంద్రంలోని గణేష్‌వాడలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. పట్టణంలోని గణేష్‌వాడకు చెందిన మాదాసు అన్నపూర్ణ రోజుమాదిరిగానే ఉదయం 6.30గంటల ప్రాంతంలో ఇంటిముందు పూలు తెంపేందుకు రాగా ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు దుండగులు మెడలోనుంచి పుస్తెలు తాడును దొంగతనం చేసేందుకు యత్నించారు. ఈ క్రమంలో దుండగలను సదరు మహిళ అన్నపూర్ణ ప్రతిఘటించి కేకలు వేయడంతో ఆమె చేతికి గాయం చేసిన గుర్తుతెలియని దుండగలు పరరైనట్లు తెలిపారు. కాగా, మాదాసు అన్నపూర్ణ దుండగులను ప్రతిఘటించే క్రమంలో చేతికి స్వల్పగాయాలు అయినట్లు తెలిపారు. సంఘటనపై సమాచారం తెలుసుకున్న పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, గత ఐదురోజుల క్రితం లింగాలఘణపురం మండలం పటేల్‌గూడెంకు చెందిన బండ సోమలక్ష్మీ అనే వృద్ధురాలుకు చెందిన నాలుగున్నర తులాల బంగారు గొలుసును తెల్లవారుజామున మెడలోనుంచి చైన్‌స్నాచర్‌లు చోరికి పాల్పడిన సంఘటన మరువక ముందే మంగళవారం జిల్లాకేంద్రంలో ఉదయం చైన్‌స్నాచర్‌లు చోరికి యత్నించడంతో మహిళలు ఒంటరిగా బయటకు రావాలంటేనే బెంబేలెత్తుతున్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే తడిసి ముద్దయిన ధాన్యం

### భారీ వర్షాలతో రైతన్నలకు కన్నీటి కష్టాలు



**చెన్నారావుపేట, మే 30, ప్రభాతవార్త** అకాల భారీ వర్షాలతో మరోసారి రైతులకు కనీటి కష్టాలు మొదలయ్యాయి. ఈ ఏడాది రబి సీజన్‌లో వరుణుడు రైతులతో దోబూచులాడుతున్నాడు. ఇప్పటికే భారీ వర్షాలతో పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయారు. కాస్తోకూస్తో పండిన ధాన్యం చేతికందే దశలో మరోసారి వర్షం రైతులను నట్టేట ముంచింది. మండలంలోని వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యం రాశులు ఆరబోసి ఉన్నారు. మరో వారం గడిచిందంటే ధాన్యమంతా కంతాలై మిల్లర్లకు చేరాల్సి ఉంటుంది. ఇలాంటి క్రమంలో మంగళవారం తెల్లవారు జామునుండి మండలంలో ఈదురుగాలులతో కూడిన ఓ మోస్తారు భారీ వర్షం కురిసింది. ఈ వర్షంతో అట్టి ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతన్నలు పడరాని పాట్లు పడ్డారు. వర్షాలతో ధాన్యాన్ని కప్పినప్పటికి వర్షపు నీటితో ధాన్యం తడిసి ముద్దయిపోయింది. దీంతో రైతులు దిగాలు పడ్డారు. తడిచిన ధాన్యం ఎలా అమ్ముకోవాలంటూ గోడు వెల్లబోసుకుంటున్నారు. కాగా మండలంలో 8.2 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైనట్లు రెవిన్యూ అధికారులు పేర్కొన్నారు.

## తిమ్మంపేటలో ద్వజస్థంబ ప్రతిష్ఠాపన పూజలు



**దుగ్గొండి, మే 30, ప్రభాతవార్త** మండలంలోని తిమ్మంపేట గ్రామంలో శ్రీయోగానంద లక్ష్మీనర్సింహ స్వామి దేవాలయంలో ద్వజస్థంబ పున: ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాటికి మూడవ రోజుకు చేరుకుంది. స్వామికి అభిషేకం బొడ్రాయి వద్ద గుమ్మడికాయ పూజ, గరుడ యంత్రం, నవధాన్యాల పూజల, వేదపండితులతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పిల్లాపాపలు చల్లంగా ఉండాలని నిత్య హోమం, మూల మూర్తి హోమం, ధాన్యాదివావాసము చేశారు. ద్వజస్థంబం వద్ద బియ్యమును సమర్పించారు. బొడ్రాయి వద్ద శాంతి హోమం గుమ్మడికాయ పూజ నిర్వహించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని నవ ధాన్యాల హోమం పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోడెం విద్యాసాగర్, పూజారులు మరిగంటి ఆనందకుమార్, మరిగంటి అరుణ్‌కుమార్, రామ్‌కి, తిరుపతి, సొడారపు శోభన్‌బాబు, దొనపాటి విజేందర్‌రెడ్డి, సొడారపు రాజు, తడుక సందీప్, తోటకూరి నాగరాజు, పాలడుగుల రాజేందర్, తోటకూరి శ్రీనివాస్, దాసి నవిన్, దండు రవి, పోషాల పాణి, శ్రీనివాసచారి, ఉండ్రాతి ఎల్లయ్య, సైడారపు రవికుమార్, బీరం ప్రభాకర్‌రెడ్డి, సొడారపు బాలయ్య, గంగాడి అశోక్‌రెడ్డి, శ్రీరాముల సంపత్, దొనపాటి జనార్ధన్‌రెడ్డి, మోడెం రాజమౌళి, పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో తడిచిన ధాన్యం



**దుగ్గొండి, మే 30, ప్రభాతవార్త** ఉదయం కురిసిన అకాల వర్షానికి మొక్కజొన్న, వరి ధాన్యం తడిచింది. మండలంలోని వివిధ గ్రామాల కొనుగోలు కేంద్రాల సెంటర్లలో రైతులు వేసిన వరి ధాన్యం మొక్కజొన్న బస్తాలు వేసి వాటిపైన తార్పలిన్ కప్పి ఉంచారు. తిమ్మంపేట, మాందాపురం, బొమ్మరోనిపల్లి, మల్లంపల్లి, గోపాలపురం, నాచినపల్లి, లక్ష్మీపురం గ్రామాల్లో తెల్లవారు జామున ఈదురు గాలుకు బస్తాలపై వేసిన తార్పలిన్ మొత్తం లేచిపోవడంతో రైతుల బస్తాలు తడిచిపోయాయి. రైతుల వరి, మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు. రైతులకు పూర్తి స్థాయిలో బార్దాన్ బస్తాలు అందేవిధంగా చేసి రైతులను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చెయ్యాలి



**నెక్కొండ,మే 30, ప్రభాతవార్త** నెక్కొండ మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్‌లో నెలల తరబడి ధాన్యాన్ని తరలించి కొనుగోలు చెయ్యకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారని బిజెపి నాయకులు మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నెక్కొండ, నర్సంపేట ప్రధాన రహదారిపై కాంగ్రెస్ నాయకులు రైతులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు దిగివచ్చి వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి తరళించాలని లేని పక్షంలో ఆందోళన చేపడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి టిపిసిసి మెంబర్ సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, కాసు మల్లికార్జున్‌రెడ్డి, పెండ్యాల హరిప్రసాద్, మూసిన మాధవ్, బండి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో దుక్కిటెద్దు మృతి



**రేగొండ, మే 30, ప్రభాతవార్త** మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన కూతురు చంద్రారెడ్డికి చెందిన దుక్కిటెద్దులు మంగళవారం తన చేనులో మేతకు వెళ్లగా రాత్రి కురిసిన గాలి వానలకు త్రీఫేస్ వైర్లు తెగి పడ్డాయి. ఎవరూ గమనించకపోవడంతో మేతకు అటువైపు వెళ్లి కరెంటు షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాయి. వెంటనే సర్పంచ్‌కు సమాచారం ఇవ్వగా విద్యుత్ అధికారులతో మాట్లాడి తెగిపడ్డ వైర్‌లకు కరెంటు సప్లైని నిలిపివేశారు. సుమారు రూ.50వేల పైబడి విలువ గల ఎద్దు మృతి చెందడంతో రైతు చంద్రారెడ్డికి తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను సర్పంచ్ కట్ల రాణి-మధుసూదన్ రెడ్డి, ప్రజలు కోరారు.

## విద్యుద్ఘాతంతో పాడిగేదెలు మృతి



**పర్వతగిరి, మే 30, ప్రభాతవార్త** విద్యుద్ఘాతంతో రెండు పాడిగేదెలు మృతిచెందిన సంఘటన మండలంలోని కొంకపాకలో నెలకొంది. గ్రామానికి చెందిన పర్కాల ఎల్లస్వామికి చెందిన రెండు పాడిగేదెలు కరెంట్ షాక్‌తో మృతి చెందాయి. తన ఇంటి ఎదురుగా ఉన్న ఖాళీ ప్లేస్‌లో రోజులాగే గేదెలను కట్టేశాడు. మంగళవారం ఉదయం పడిన వర్షానికి పక్కనే ఉన్న 11 కేవి విద్యుత్ స్థంబానికి ఉన్న సపోర్ట్ వైర్ షార్ట్ సర్క్యూట్ వలన గేదెలు మృతిచెందాయి. రెండు గేదెలు సుమారు 1లక్ష 50వేలు ఉంటాయని బాదితుడు విలపిస్తూ తెలిపారు. ప్రభుత్వం తరుపున తనను ఆదుకోవాలని కోరాడు.

## జల్లిలో మేరి లైఫ్‌పై ర్యాలీ

**చెన్నారావుపేట, మే 30, ప్రభాతవార్త** మండలంలోని జల్లి గ్రామంలో మేరి లైఫ్ కార్యక్రమంపై మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు నర్సంపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో మైరీలైఫ్ మేరా స్వచ్ఛ స్వహార్‌పై ర్యాలీని గ్రామ సర్పంచ్ సతీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలను నిర్మూళించి స్వచ్ఛతపై అడుగులు వేయాలన్నారు. దీంతో ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేసుకోవచ్చున్నారు.ఇందుకు ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఇందులో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మంజుల, పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడి సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు

**కాటారం/మహముత్తారం, మే 30, ప్రభాతవార్త**



ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని కాటారం, మహముత్తారం మండలాల్లో కేక్ కట్ చేసి బాణసంచా పేలిచ్చ పండ్లు, స్వీట్లను పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని పురస్కరించుకొని పలువురు నాయకులు మాట్లాడారు. ఈప్రాంత అభివృద్ధి ప్రదాత మాజీమంత్రి, ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంథని ప్రాంత అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసి మంథని ప్రాంత అభివృద్ధి బాటలో నడిపి విద్యారంగంలో మంథని ప్రాంతాన్ని ఉన్నత స్థాయిలో నిలిపిన ఘనత శ్రీధర్‌బాబుదని కొనియాడారు. తండ్రి శ్రీపాదరావు ఆశయ సాధనకోసం ఈప్రాంతంలోని అట్టడుగు బడుగు బలహీన వర్గాల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న మహోన్నతమైన నాయకుడు శ్రీధర్‌బాబు అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసన సభ వ్యవహారాల మంత్రి ఆనాడు ఆంధ్ర ప్రాంతా ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తెలంగాణ ముసాయిదా బిల్లును శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగా ఉన్న శ్రీధర్‌బాబు చాకచక్యంగా వ్యవహరించి తెలంగాణ ఆకాంక్ష నాలుగుకోట్ల ప్రజల యొక్క చిరకాల కోరిక ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర వహించి రాష్ట్రానికి ఎనలేని సేవచేసిన వ్యక్తి శ్రీధర్‌బాబు రాజకీయంగా ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షిస్తూ శ్రీధర్‌బాబుకు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధుల, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామాల నాయకులు, కార్యకర్తలు, శ్రీధర్‌బాబు అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం కాటారం మండల అధ్యక్షుడు తెప్పెల దేవేందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జడ్పీటీసీ అంగోత్ సుగుణ, మహిళా కాంగ్రెస్ కాటారం మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, శంకరాంపల్లి సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్, కొత్తపల్లి సర్పంచ్ జఅఈ్మర రఘురాం నాయక్, చీమల వెంకటస్వామి, చీమల రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, మంత్రి ప్రభాకర్, మంత్రి నరేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మహముత్తారం మండలంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడువలి, జడ్పీ ఫ్లోర్ లీడర్, జడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్య, ఎంపిపి రత్నం సుబద్ర-సడవలి, కో-ఆప్షన్ మెంబర్ నజీర్ ఖాన్, ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు, రామోజీ, గుంపులరామయ్య, పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ ముక్కెర రాజమల్లు గౌడ్, బీసీ సెల్ మండల



ప్రధాన కార్యదర్శి అట్టెం రమేష్, బీసీసెల్ మండల అధ్యక్షుడు రంగు రవీందర్ గౌడ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జాడీ రాజయ్య, ప్రేమ్‌నగర్ సర్పంచ్ జాటోత్ రమ్య-వంశీరాజ్, మహముత్తారం ఉపసర్పంచ్ వేముల మధూకర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు లింగమల్ల రాజయ్య, దామెరకుంట తిరుపతి, తింగయ్య, రామచంద్రం, రవి, బాపు, లచ్చయ్య, మల్లయ్య, అశోక్, వెంకటయ్య, పోషయ్య, రవీందర్, శ్రీనివాస్, రజాకర్, విజేందర్, అశోక్, దేవేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలు

**కాటారం, మే 30, ప్రభాతవార్త**

ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జడ్పీటీసీ అంగోత్ సుగుణ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించుకున్నారు. ఈమేరకు కాటారం మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, కాంగ్రెస్ నాయకులు కుంభం రమేష్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తడిసిన మక్కలను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**-కాంగ్రెస్ నేత గండ్ర సత్యనారాయణరావు**



**చిట్యాల, మే 30, ప్రభాతవార్త**

అకాల వర్షం వల్ల తడిసిన మక్కలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని టిపిసీసీ కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ గండ్ర సత్యతనారాయణ రావు డిమాండ్ చేశారు. ఈమేరకు మండలకేంద్రంలోని ఐకేపి సెంటర్‌లో తడిచిన మక్కలను రైతులతో కలిసి ఆయన మంగళవారం పరిశీలించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా, మండల నాయకులు మూల శంకర్ గౌడ్, ముకిరాల మధువంశీ కృష్ణ, గడ్డం కొమురయ్య, శ్రీనివాస్ నాయక్, మార్కండేయ, బుర్ర లక్ష్మణ్, కుమార్, ఎంపిటీసీ దెబ్బేట అనిల్, పిఏసిఎస్ మాజీ వైస్ ఛైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై సమావేశం

**కాటారం, మే 30, ప్రభాతవార్త**



కాటారం, మల్హార్‌రావు, మహముత్తారం మండలాల యంపిడిఓలు, యంపిఓలు, పంచాయతీ కార్యదర్శులకు మంగళవారం దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై పంచాయతీ రాజ్, ఆర్‌అండ్‌బి మంత్రులు, పిఆర్ డైరెక్టర్, పిఆర్, హనుమంత రావు, సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానీయాలు వీడియో కాన్ఫరెన్స్ సమావేశాన్ని కాటారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో కాటారం, మల్హార్‌రావు యంపిడిఓలు మాలోత్ శంకర్ నాయక్, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## రైతులు అధైర్య పడొద్దు..

**-బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి**

**-వరి కల్లాలను పరిశీలించిన సిఎన్నార్**

**కాటారం, మే 30, ప్రభాతవార్త**

మండలంలోని ధన్వాడ, దేవరాంపల్లి, శంకరాంపల్లి, గంగారం, విలాసాగర్, కొత్తపల్లి గ్రామాల్లో రాత్రి కురిసిన అకాల వర్షాల కారణంగా రైతుల ధాన్యం తడిసి బాధపడుతుండడంతో రైతులందరికీ ధైర్యం నిలిపినట్లు పేర్కొన్నారు. రైతులకు ఎల్లవేళలా రాష్ట్ర ప్రభుత్వం బిఆర్ఎస్ సర్కార్, సిఎం కేసిఆర్ అండగా ఉంటారని తెలిపారు. ఈమేరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, సివిల్ సప్లై డిఎం, తదితర అధికారులతో ఫోన్‌లో మాట్లాడి రైతుల ఇబ్బందులను వివరించి కల్లాల నుండి తక్షణమే తరలించి రైతులకు అండగా ఉండాలని కోరినట్లు తెలిపారు. వారితో పాటు స్థానిక నాయకులు, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయ పున:నిర్మాణానికి విరాళం అందజేత

**కాటారం, మే 30, ప్రభాతవార్త**



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో నిర్మిస్తున్న హనుమాన్ ఆలయ పున:నిర్మాణానికి విరాళాల వెల్లువ కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే పలువురు ఆలయ పున:నిర్మాణంలో తమ వంతుగా ముందుకు వచ్చి స్వచ్ఛంధంగా విరాళాన్ని అందజేసి భక్తిని చాటుకున్నారు. మంగళవారం గారెపల్లి గ్రామానికి చెందిన మంత్రి పోచమ్మ-లింగయ్య దంపతుల ఆధ్వర్యంలో వారి కుమారులు రూ.10,016 విరాళాన్ని అందజేశారు. ఈమేరకు ఆదంపతులను శాలువాతో ఆలయ పున:నిర్మాణ కమిటీ ఘనంగా సన్మానింప జేసింది. ఈకార్యక్రమంలో తోట జనార్ధన్, కొట్టె శ్రీహరి, పసుల శంకర్, కొట్టె ప్రభాకర్, కొట్టె శంకరయ్య, కొట్టె జనార్ధన్, తోట వెంకటస్వామి, మంత్రి పోచమ్మ-లింగయ్య దంపతుల కుమారులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

**-ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి**

**చిట్యాల, మే 30, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను మండల ప్రజలు ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి పిలుపునిచ్చారు. ఈమేరకు వారు 'ప్రభాతవార్త'తో మాట్లాడారు. జూన్ 2నుండి 20రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించినట్లు చెప్పారు. ఉత్సవాల నిర్వాహణ కోసం గ్రామ, మండల స్థాయిలో ఏర్పాట్లు ముమ్మరంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ షెడ్యూల్ ప్రకారం ఉత్సవాల నిర్వాహణ జరగాలని కోరారు. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం పదేళ్ల కాలంలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. గత ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని సిఎం కేసిఆర్ చేసి నిరూపించారని గుర్తు చేశారు. గ్రామ, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

# ఆవేశం ఆలోచనతో ఉద్యమాన్ని కొనసాగించాలి

**- ఆచార్య పాపిరెడ్డి**




**ఎడ్యుకేషన్ కేయూ, మే30 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకులందరూ ఆవేశంతో ఆలోచనతో ఉద్యమాన్ని చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ ఆచర్య తుమ్మ పాపిరెడ్డి అన్నారు. మంగళవారం కేయూ క్యాంపస్‌లోని కామర్స్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగం సెమినార్ హాల్‌లో "ఛలో కాకతీయ యూనివర్సిటీ" పేరుతో నిర్వహించిన రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఒప్పంద అధ్యాపకుల సదస్సుకు రాష్ట్ర ఒప్పంద అధ్యాపకుల జేఏసీ కన్వీనర్ డాక్టర్ కర్ణాకర్‌రావు అధ్యక్షతన అధ్యక్షత వహించారు. ఈసదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ పాపిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒప్పంద అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేసే విధంగా గతంలో అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందచేయడం జరిగిందని, ఇందులో భాగంగానే ఒప్పంద అధ్యాపకుల వేతన పెంపు విషయం, 30శాతం ఫిట్మెట్ వంటి బెనిఫిట్స్ అధ్యాపకులకు కలగచేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఒప్పంద అధ్యాపకులందరినీ రెగ్యుల రైజ్ చేస్తే మొట్టమొదట సంతోషపడే వారిని నేనేనని పాపిరెడ్డి అన్నారు. ఐతే ఆవేశంతో ఆలో చనతో ఉద్య మాన్ని ముందుకు తీసుకుపోవాలని, ఉద్యమం కలిసికట్టుగా పోరాడితే సాధించే అవకాశాలు ఉన్నాయని అన్నారు. మీరు చేపట్టే ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని పాపిరెడ్డి హామీ ఇచ్చారు. ఆన్‌లైన్‌లో హైదరా బాద్ సెంట్రల్ యూనివర్సిటీ విశ్రాంతి ఆచార్యు లు హరగోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర విశ్వ విద్యాలయ ఒప్పంద అధ్యాపకులు కలిసికట్టుగా ఉద్యమించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకవచ్చి రెగ్యులరైజ్ అయ్యే విధంగా ఒక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు పోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విశ్వ విద్యాలయంలో పనిచేస్తున్న ఒప్పంద అధ్యా పకులను వెంటనే రెగ్యు లర్ చేయాలని, గత 25సంవత్సరాలుగా ఒప్ప ంద అధ్యాపకులు గాని చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన మేంకు వెంటనే విశ్వ విద్యాలయ ఒప్పంద అధ్యా పకులను రెగ్యులర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వివిధ విశ్వ విద్యాలయాల నుంచి వచ్చిన జేఏసీ నాయకులు ప్రసంగించగా అన్ని విశ్వవిద్యాల యాల నుంచి 200మంది ఒప్పంద అధ్యాపకులు ఈ సదస్సులో పాల్గొన్నారు.



## దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన సీఈఓ

**చిట్యాల, మే 30, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి, జడ్పీ సీఈఓ విజయలక్ష్మీ అన్నారు. ఈమేరకు మండలకేంద్రంలోని రైతువేదికలో చేసిన ఏర్పాట్లను వారు మంగళవారం పరిశీలించారు. వారివెంట ఎంపిడిఓ రామయ్య, ఎంపిఓ రామకృష్ణ, ఏపిఎం మంజుల, ఏపిఓ ఆలీమ్, సూపరిండెంట్ ఎండీ హుస్సేన్, సర్పంచ్‌లు పూర్ణచందర్ రావు, పుట్టపాక మహేందర్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## మన అగ్రిటెక్ ఎండి ఆధ్వర్యంలో రైతులకు మజ్జిగ పంపిణి

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**



మన అగ్రిటెక్ ఆధ్వర్యంలో ఆసియాలోనే రెండవ అతిపెద్ద ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌కు సుదూర ప్రాంతాల నుండి వచ్చిన రైతు సోదరులకు మన అగ్రిటెక్ ఎండి రైతు బాంధవుడు పాశికంటి రమేష్ ఆధ్వర్యంలో మజ్జిగను అందించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా మన అగ్రిటెక్ ఎండీ పాశికంటి రమేష్ స్వయంగా మజ్జిగను అందిస్తూ తనవంతుగా రైతుల దప్పికను తీర్చడంలో ఎంతో ఆనందం పొందానని ఆయన తెలిపారు. దాదాపు ఐదు వేలకు పైగా రైతులకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి రైతులు, మార్కెట్ సిబ్బంది, మన అగ్రిటెక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సంఘానికి ఎన్నికైన కేయూ నాయకులు




**ఎడ్యుకేషన్ కేయూ, మే30 ప్రభాతవార్త :** హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలంగాణ యూనివర్సిటీస్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (తూంటియా) సర్వసభ్య సమావేశం ఆచార్య జి.రామ్‌రెడ్డి అధ్యక్షతన దూరవిద్యాకేంద్రం సమావేశ మందిరంలో సోమవారం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు హాజరై సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు రాష్ట్ర ఉద్యోగ సంఘం తూంటియా ఎన్నికల కమిటీ నూతన కార్యవర్గం ప్రకటించింది. ఈ కార్యవర్గం మూడుసంవత్సరాల పాటు పనిచేస్తుంది. ఈ ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షుడిగా బి.జ్ఞానేశ్వర్(ఉస్మానియా), సెక్రటరీ జనరల్ ఎస్.అమృతరెడ్డి (వ్యవసాయ విశ్వవిద్యాలయం), జనరల్ సెక్రటరీ వల్లాల తిరుపతి(కేయూ), గౌరవ అధ్యక్షునిగా మహేష్‌గౌడ్(డా.బీఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ), వివిధ విశ్వ విద్యాలయాల నుంచి కార్యవర్గం ఎన్నుకోబడ్డారు. కేయూ నుంచి వల్లాల తిరుపతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శితోపాటు లకావత్ యాదగిరి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, అబ్దుల్ షుకూర్ ఉపాధ్యక్షులుగా, మహ్మద్ యూనస్, పి.కొమురయ్య కార్యదర్శిగా, ఆర్.అరుణ కుమారి మహిళ కార్యదర్శిగా, పి.అంకూస్ కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైనారు. ఈసందర్భంగా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న రెగ్యులర్, టైం స్కేల్, తాత్కాలిక ఒప్పంద ఉద్యోగులందరిని కలుపుకుని సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి, పటిష్టమైన పోరాటాలతో బోధనేతర ఉద్యోగుల సమస్యల పరిష్కారం చేయించి తీరుతామన్నారు. నూతన కమిటీని పలు విశ్వవిద్యాలయాల సంఘాల బాధ్యులు, ఉద్యోగులు అభినందించారు.

## దుర్గమ్మ పండుగ ఉత్సవాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నేతలు

**రాయపర్తి, మే 30, ప్రభాతవార్త**



మండలంలోని దుబ్బతండ గ్రామంలో జరుగుతున్న దుర్గమ్మ పండుగ ఉత్సవాల్లో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, మండల రైతుబంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, సర్పంచ్‌లు దేదావత్ కమల వెంకన్న, రాయపర్తి సర్పంచ్ గారె నర్సయ్య, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు ముత్తిడి సాగర్‌రెడ్డి, మండల పార్టీ నాయకులు బద్దం వేణుగోపాల్‌రెడ్డి, చిన్నల లక్ష్మీనారాయణ, గూడెల్లి శ్రీనివాస్, బద్దం రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌ను సన్మానించిన పోస్టల్ సూపరిండెంట్

**పర్వతగిరి, మే 30, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం నారాయణపురం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గంట స్వప్న పోస్టల్ డిపార్ట్మెంట్లో ఉత్తమ సర్వీస్ అందించినందుకు వరంగల్ పోస్టల్ సూపరిండెంట్ నరసింహారావు మంగళవారం ఆమెను ఘనంగా సన్మానించారు.ఉమ్మడి వరంగల్ పోస్టల్ సబ్ డివిజన్లో పిఎల్ఐ,ఆర్‌పిఎల్ఐ పాలసీలు చేర్పించడంలో స్వప్న ఉత్తమ కృషి చేసినందుకు గాను ఆమెకు సర్టిఫికెట్ అందించి,సన్మానించినట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ల సేవలు చాలా అవసరమని, ప్రతి ఉద్యోగి ముందంజలో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ వరప్రసాద్, ఐపీఓ సుమన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గడువు తేదిని పొడగించాలని గీత కార్మికుల వినతి

**పర్వతగిరి, మే 30, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గీత బీమా పతకము గీత కార్మికులు ప్రమాద వశాత్తు తాడి చెట్టుపై నుండి పడిన లేదా మరణించిన గీతా బీమా పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలు ఇవ్వ బడుతుంది. ఇట్టి పథకం కోసమై లబ్దిదారులు తమకు సంబంధించిన ఆధారాలు ఇవ్వవలసిన గడువు 31-05తో ముగినయుండగా కొన్ని అనివార్య కారణాల వల్ల సకాలంలో సేకరించనందువల్ల జూన్ 15వ తేది వరకు గడువు ఇవ్వాల్సిందిగా అబ్కారి సూపరిడెంట్‌ను తమ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పట్టాపురం ఏకాంతంగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్, జిల్లా గౌడ సంఘం నాయకులు రంగుకుమార్‌గౌడ్ పిఏసిఎస్ వంగపాడు చైర్మన్ మేరుగు రాజేష్‌గౌడ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర నాయకులు జనగాం వెంకటేశ్వర్లుగౌడ్ పాల్గొన్నారు.

## సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**రాయపర్తి, మే 30, ప్రభాతవార్త**



మండలంలోని మైలారం గ్రామంలో శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో సీతారామచంద్ర, లక్ష్మణ సమేత శ్రీభక్తఆంజనేయ శ్రీగణేష వనతేయ, శ్రీరుద్ర నందీశ్వర, నవగ్రహ, పాండురంగ పునఃప్రతిష్ఠా, శిలా ధ్వజస్తంభ, మహాప్రతిష్ఠా మహాకుంభాభిషేక మహోత్సవంలో కొనసాగుతున్న ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఐదవ రోజులో భాగంగా స్వాగత తోరణ కార్యక్రమం ఆయోధ్య నుంచి మట్టి యంత్రాల వితరణ కార్యక్రమంలో భాగంగా గ్రామ చివరి ఎస్సార్ పెట్రోల్ పంప్ నుండి అర్చకుల ఆధ్వర్యంలో, శ్రీరామ భక్తులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత, భారీ ఎత్తున డప్పు చప్పుల్లు, సన్నాయి, మేళం, మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికి ర్యాలీతో రామాలయం వరకు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కుటీర పరిశ్రమల ద్వారా మహిళలు ఆర్థిక చైతన్యం పొందవచ్చు




నర్సంపేట, మే 30, ప్రభాతవార్త

కుటీర పరిశ్రమల ద్వారా మహిళల ఆర్థిక చైతన్యం పొందవచ్చు అని నర్సంపేట టిఆర్ఎస్ పార్టీ నాయకులు గుంటి కిషన్ అన్నారు. మంగళవారం ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ వరంగల్ సహకారంతో ఛాయా సోషల్ సర్వీస్ సొసైటీ నర్సంపేట వారి ఆధ్వర్యంలో నర్సంపేటలోని 12వ వార్డు పరిధిలో స్థానిక కౌన్సిలర్ ఎండి పాషా అధ్యక్షతన హాజరైన ముస్లిం మైనార్టీ మరియు ఇతర మహిళలకు ఉచిత మగ్గం శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గుంటి కిషన్ హాజరై మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఎస్సీ ఎస్టీల తర్వాత మైనార్టీలు ఆర్థికంగా పురోగమనము చెందడం లేదని దీనికి గల కారణం సరైన ఉపాధి మరియు విద్యా అవకాశాలు లేకపోవడం అని తెలిపారు. అంతేకాకుండా ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు తీసుకొని చిన్న కుటీర పరిశ్రమలు స్థాపించుకొని ఆర్థిక చైతన్యం పొందవచ్చు అని సూచించారు. మహిళలు వాళ్ళు నేర్చుకున్న శిక్షణకు అనుగుణంగా స్థానిక అధికారులు మరియు బ్యాంకర్ల సహకారంతోటి నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సహకారంతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి తగిన ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గౌస్ ఎండి గౌస్ బేగం, ఛాయా సోషల్ సర్వీస్ సొసైటీ కార్యదర్శి కోట డేవిడ్, ఎఫ్ఎం సోషల్ సర్వీస్ సొసైటీ నుండి ప్రాజెక్టు కో ఆర్డినేటర్ బత్తుల కరుణ, ప్రాజెక్ట్ అధికారి శ్రీకాంత్, మాజీ మండల విద్యాధికారి లక్ష్మీనారాయణ, ట్రైనర్ లక్ష్మితో పాటు సుమారు 30 మంది నిరుపేద మైనార్టీ మహిళలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా హాజరైన మహిళలకు మగ్గం సామాగ్రిని అందజేశారు.

# ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం విఫలం

చెన్నారావుపేట, మే 30, ప్రభాతవార్త

రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొమ్మనపల్లి దేవేందర్‌రావు అన్నారు. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు. స్థానిక సహకార సంఘం కొనుగోలు కేంద్రంలో ధాన్యం రాశులు పేరుకుపోవడం పట్ల వారు తీవ్రంగా మండిపడ్డారు. ఈ మేరకు ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బాసటగా నిలిచారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ధాన్యం రాములతో రైతులు 20 రోజులుగా కేంద్రాల వద్దే ఉంటున్నారన్నారు. గన్ని సంచులు ఇవ్వరని ఇచ్చిన కాంటాలు కావడం లేదన్నారు. దీంతో రైతులు పగలు రాత్రనక ధాన్యంతోనే పడిగాపులు కాస్తున్నారన్నారు. ప్రతి గింజను కొనుగోలు చేస్తామని చెబుతున్న అధికార పార్టీ నేతలు చేతల్లో చూపించడం లేదన్నారు. కేవలం ఫోటోలకు ఫోజులు ఇచ్చి వచ్చి వెళుతున్నారన్నారు. అంతేకాక తరుగు పేరుతో మరోసారి రైతులను మోసం చేస్తున్నారన్నారు. ఆత్మీయ సమ్మేళనాలు, సభలు, సమావేశాలతో కాలం గడుపుతున్నారు తప్పా రైతుల పక్షాన నిలవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి, వివిధ మండలాల బాధ్యులు ఎర్రల్ల బాబు, లక్ష్మణ్‌నాయక్, బత్తిని రాజేందర్, జిల్లా కార్యదర్శి మొగిలివెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి తూటి పావని, ఉపాధ్యక్షులు రమేష్‌యాదవ్, సర్పంచ్‌లు, వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



నర్సంపేట, మే 30, ప్రభాతవార్త

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణ కేంద్రంలో స్థానిక ఎస్ఎఫ్ఐ ఆఫీసులో ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా సహాయ కార్యదర్శి శివరాత్రి ప్రశాంత్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలలో పుట్టగొడుగులుగా పుట్టుకొస్తూ ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ విద్య వ్యాపారంగా మారుస్తూ లాభాల కోసం ఎంతకైనా తెగించే అటువంటి పరిస్థితి ఉందన్నారు. వరంగల్, నర్సంపేట ప్రాంతాలలో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు సరైన పర్మిషన్ లేకుండానే విచ్చలవిడిగా పాఠశాలలు నడుపుతున్నటువంటి పరిస్థితి ఉందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా టెక్నో, డిజి, ఐఐటి పేర్లను తోకలుగా తగిలించుకొని తలిదండ్రుల నుండి విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నటువంటి పద్ధతి ఉందన్నారు. జీవో 59 నిబంధనలకు విరుద్ధంగా అత్యధిక ఫీజులు వసూలు చేస్తూ అంతేకాకుండా బుక్స్, యూనిఫామ్స్ మరియు అడ్మిషన్ల పేరుతో కూడా పిల్లల తలిదండ్రుల నుండి ఫీజులు వసూలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాకేష్, నాయకులు పొన్నాల తరుణ్, మంజలి విజయ కాంత్, విష్ణువర్ధన్, వంశీ, నాగరాజు, కుమార్ పాల్గొన్నారు.

# తడిచిన మక్కలను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

దుగ్గొండి, మే 30, ప్రభాతవార్త

రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన పంటలు అకాల వర్షాలకు తడిచిన మొక్కజొన్న వరి పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు దేవేందర్‌రావు అన్నారు. మండలంలోని గోపాలపురం వెంకటాపురం గ్రామాల్లో మంగళవారం కొనుగోలు సెంటర్లను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉదయం అకాల వర్షానికి తడిచిన మొక్కజొన్న వరి ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలన్నారు. అకాల వర్షాల వల్ల రైతులు కన్నీళ్ల పెడుతుంటే పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పార్వతమ్మ, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, నాయకులు, వేముల ఇంద్రదేవ్, కిరణ్‌రెడ్డి, లక్ష్మణ్‌నాయక్, కత్తి కిరాన్; రామారావు, శ్రీను, సర్పంచ్‌లు, హింగోలి రాజేశ్వర్‌రావు, పెండ్యాల మమత రాజు, మొమ్మినేని కుమార్, రాజేశ్వరచారి, వెంకన్న, వీరేశం, శ్రీనివాస్‌రెడ్డి, ఆవుల నర్సింహారెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## నర్సంపేట వార్త

# బస్టాండు కూల్చివేతపై పోలీసులకు ఫిర్యాదు



చెన్నారావుపేట, మే 30, ప్రభాతవార్త

బస్టాండును అక్రమంగా కూల్చివేయడంపై పలువురు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ అభివృద్ధి పనుల్లో భాగంగా ఆర్టీసి బస్టాండ్ ఎలాంటి ముందస్తు అనుమతి సమాచారం లేకుండానే కూల్చివేయబడింది. దీనిపై గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, స్థానిక గ్రామ పంచాయతీలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అలాగే కూల్చిన బస్టాండును పరిశీలించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రోడ్డు వెడల్పుకు గుర్తించిన హద్దుల మేరకే పనులు చేయాల్సి ఉంటుందన్నారు. అలాంటిది బస్టాండును కూల్చడం సరికాదన్నారు. ఈ ఘటనను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రోడ్డు పనులు పూర్తికాగానే బస్టాండును ప్రజల సౌకర్యార్థం అభివృద్ధి చేద్దామని నిర్ణయించామన్నారు. అలాంటిది కొంత మంది వ్యక్తులు సదరు కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై బస్టాండును కూల్చివేశారన్నారు. పబ్లిక్ సంస్థలను అనుమతి లేకుండా కూల్చడం మంచిది కాదన్నారు. దీనిపై పోలీసులు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జున్నుతుల శ్రీధర్‌రెడ్డి, బండి ఉపేందర్, రాసమల్ల సతీష్, గొడిశాల సురేందర్, గట్ల రాంబాబు, కంకల రాజు, మరాటి నర్సయ్య తదితరులు ఉన్నారు. కాగా బస్టాండు కూల్చడయంపై సంబంధిత ఆర్టీసి అధికారులు వెంటనే స్పందించారు. డిపో మేనేజర్ విజయ మాధురి, ఏవో రాజాబాబులు చెన్నారావుపేట ఎస్ఐతో పాటు, సిఐ, ఏసిపి, సిపీలకు ఫిర్యాదు చేశారు. సమగ్ర విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని అలాగే కూల్చేసిన బస్టాండును తిరిగి నిర్మించేలా చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరు నీటి ప్రాధాన్యతను గుర్తించాలి



చెన్నారావుపేట, మే 30, ప్రభాతవార్త

దైనందిక జీవితంలో నీటి యొక్క అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు దాని యొక్క ప్రాధాన్యతను మరిచిపోకూడదని నెహ్రూ యువ కేంద్రం వాలంటీర్ జాటోతు వినోద్‌నాయక్ అన్నారు. జిల్లా కోఆర్డినేటర్ చింతల అన్వేష్ ఆదేశాలతో వర్షపు నీటిని వడిసి పట్టడండి అనే అంశంపై స్థానిక పర్శునాయక్‌తండా గ్రామంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాలంటీర్ మాట్లాడుతూ జీవకోటికి నీరు ప్రాణాధారమమన్నారు. అలాంటి నీటిని ఎల్లప్పుడు వృదా చేయకూడదన్నారు. వర్షపు నీరు వృదా కాకుండా ఇంకుడుగుంతలు, చెక్‌డ్యాములు, చెరువుల పూడిక తీయడం మూలంగా భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. తమవంతు బాధ్యత ప్రతి ఒక్కరు నీటిని పొదుపు చేయడం వల్ల భవిష్యత్‌లో నీటి సమస్యలు తీరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామి సిబ్బంది యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## వేసవి సెలవుల్లో విధులకు రమ్మనడం సరికాదు

**ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు ఏళ్ళ మధుసూదన్**
**ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్**





**ములుగు, మే 30, ప్రభాతవార్త :**
రాష్ట్ర విద్యాశాఖ అధికారుల అనాలోచిత నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని ఎస్టీయు ములుగు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏళ్ల మధుసూదన్, శిరుప సతీష్ కుమార్‌లు అన్నారు. గత ఏప్రిల్ లోనే రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు జూన్ 11 వరకు సెలవులు ప్రకటించి ఇప్పుడు బడిబాట పేరుతో జూన్ 1 నుండే పాఠశాలల విధులకు హాజరుకావాలని ఉపాధ్యాయులను ఆదేశించడం ఏంటని వారు ప్రశ్నించారు. వేసవి సెలవులకు ఎటువంటి సెలవులు మంజూరు చేయడం కుదరని వీడియో కాన్ఫరెన్స్‌లు, జూమ్ మీటింగ్‌లలో పేర్కొన్న అధికారులు జిల్లా అధికారుల ద్వారా ఆదేశాలు ఇప్పించడం సరైంది కాదని వారన్నారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులను భయభ్రాంతులను గురిచేసే ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు సకాలంలో వేతనాలు ఇవ్వడం కుదరదని, పెండింగ్ బిల్లులు ఇవ్వడం కుదరని, పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం మంజూరు చేయడం కుదరదు కానీ వేసవి సెలవుల్లో ఉపాధ్యాయుల చేత వెట్టిచాకిరి చేయించుకోవడం మంత్రం కుదురుతుందా ? అని వారు ప్రభత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో జూన్ 20 వ తేదీన మాత్రమే విద్యా దినోత్సవం ఉంటుని, ప్రభుత్వం నిర్ణయించినందున వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులను ఒత్తిడి చేయకూడదని రాష్ట్ర ప్రభుత్వాన్ని, రాష్ట్ర, జిల్లా విద్యాశాఖ అధికారులను వారు కోరారు.

## రైతులను కాపాడండి

**-రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్**



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
ఆరుగాలం కష్టపడి పండించిన రైతన్న పంటను అమ్ముకోలేని స్థితిలో ఉన్నాడని వెంటనే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండన చేశారు. మంగళవారం చల్వాయి గ్రామంలోని జాతీయ రహదారిపై కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్ ఆధ్వర్యంలో అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చే9యాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ములుగు జిల్లా అధ్యక్షులు, టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకోలు, ధర్నాలు చేస్తామని, కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్య్కమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, జిల్లా మహిళ అధ్యక్షురాలు కొమరం ధనలక్ష్మి, ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు దాసిర సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్‌రెడ్డి, ములుగు మండల అధ్యక్షులు ఎండి.చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## సిఐ కార్యాలయం తనిఖీ చేసిన ఎస్పీ



**ములుగు, మే 29, ప్రభాతవార్త :**
ములుగు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కార్యాలయంను జిల్లా ఎస్పీ గౌస్ ఆలం సోమవారం తనిఖీ చేశారు. అందులో భాగంగా కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. ఇందులో భాగంగా ఎస్పీని సిబ్బంది గౌరవ వందనం స్వీకరించారు. సిఐ విజిటర్స్ రిజిష్టర్, క్రైమ్ డైజెస్ట్ రికార్డ్సు, సిఐ ఆఫీస్‌లోని ప్రభుత్వ ఆస్తి జిల్లాలో ఆయుధ లైసెన్స్ కలిగి ఉన్న వారి జాబితా ఉన్న వారి జాబితా రిజిష్టర్డ్ కేసుల సంఖ్య వాటి స్థితిగతులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కింది స్థాయి ఉద్యోగుల యొక క్ష పర్యవేక్షణ ఇంకా మెరుగ్గా ఉండేలా చూడాలని అన్నారు. రికార్డ్స్ మెయింటెనెన్స్ సరిగా ఉండాలని, అండర్ ట్రయల్ కేసుల వివరాలు సరిగా నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ రవీందర్, సిఐ రంజిత్ కుమార్, ఎస్ఐ పవన్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ పోటీలో యువత అధిక సంఖ్యలో పాల్గొనండి

**- ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్**



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
మండలంలోని చల్వాయి గ్రామంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుతత్ సీతారాంనాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిధిగా ములుగు జిల్లా అధ్యక్షులు, టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రియాంక గాంధీ హైదరాబాద్ క్విజ్ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేశారని, ఈ పోటిలను యువత సద్వినియోగ పర్చుకుని బహుమతులు గెలుచుకోవాలని జిల్లా యువతకు పిలుపునిచ్చారు. ఆన్లైన్ నందు పేరు నమోదు చేసుకోవడానికి మీ మొబైల్ నెంబర్ నుండి 7661899899 అనే నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వగా టెక్స్ట్ మెసేజ్ రూపంలో రిజిస్ట్రేషన్ లింక్ వస్తుంది. ఆ లింకుని క్లిక్ చేసి మీ యొక్క వివరాలను నమోదు చేసి రిఫరల్ ఐడి దగ్గర మన ములుగు నియోజకవర్గ కోడ్ 1129 ఎంటర్ చేయండి. దాని తరువాత మనకు హాల్ టికెట్ నెంబర్ వచ్చును. ఆ నెంబర్‌ను భద్రపరుచుకొని ఆన్లైన్ నందు పరీక్ష రాయవలసి ఉంటుంది. ఈ పేరు నమోదుకు తేదీ చివరి జూన్ 17, అలాగే ఆన్లైన్ పరీక్ష తేదీ జూన్ 18 రోజు 60 నిమిషాల సమయంలో 60 ప్రశ్నలకు సమాధానం ఇవ్వలసి ఉంటుంది. ప్రతి నియోజకవర్గం నుండి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన మొదటి నలభై మందికి 40 బహుమతులు, అలాగే ప్రతి నియోజకవర్గం నుండి 18 సంవత్సరాలు నిండిన యువతికి ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీ అందజేయబడునని, మొదటి 3 బహుమతులు ప్రథమ బహుమతిగా ట్యాబ్ అందజేయబడునని, కావున తక్షణమే 16 నుండి 35 సంవత్సరాలలోపు యువత రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటేషన్ నందు పాల్గొని బహుమతులు గెలుచుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, జిల్లా మహిళ అధ్యక్షురాలు కొమరం ధనలక్ష్మి, ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు ఎండి.చాంద్‌పాషా, కిసాన్ సెల్ జిలాన ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, జిల్లా నాయకులు కణతల నాగేందర్‌రావు, వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, మండల మహిళ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుగొండ పూర్ణ, ఎస్‌సి సెల్ మండల అధ్యక్షులు పడిదల సాంబయ్య, ఎంపీటీసీలు చావల ఉమాదేవి నరేందర్‌రెడ్డి, గుండెబోయిన నాగలక్ష్మి అనిల్‌యాదవ్, గోపిదాసు ఏడుకొండలు, జెట్టి సోమయ్య, పాలడుగు వెంకటకృష్ణ, కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి తదితర నాయకలు పాల్గొన్నారు.

## రైతుల డబ్బులు వెంటనే ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేయాలి



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**
సోమలగడ్డ క్రాస్ వద్ద రైతులు మంగళవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై రస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ.. రైతులు ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొని ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే ప్రభుత్వం వెయ్యి పది ఏ గ్రేడ్ రకాన్ని ఈరోజున కామన్ గ్రేడ్‌గా పరిగణించి మిల్లర్లు రైతుల్ని మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా మిల్లర్లు కింటాకు రెండు మూడు కిలో చొప్పున కటింగ్ చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారులపై విషయం తెలిసినా పట్టి పట్టినట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఉన్నత స్థాయి అధికారులు ఈ విదంగా రాయమని పేర్కొన్నారని, సెంటర్ నిర్వాహకులు పేర్కొంటున్నారు. ఇప్పటికే నెల రోజులైనా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కావడం లేదని, తిరిగి రబీసీజన్‌లో పెట్టుబడులకు ఇబ్బంది అవుతుందని పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. 1010 ఏ గ్రేడ్‌గా లెక్కించి ఇప్పటివరకు రైతుల పంపిన ధాన్యం మొత్తం లెక్కలు వేసి మిల్లర్లు చెల్లించాలని, లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుండు రామస్వామి, ఖ్యాతం సూర్యనారాయణ, కడారి నాగరాజు, పి.నరహరి, గాదే శ్రీశైలం, గుండు లెనిన్, మహేందర్, సమ్మక్క, నరసయ్య, గొంది రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏటూర్‌నాగారం బ్లెడ్ డోనర్స్ సేవలు అభినందనీయం

**యువత సామాజిక సేవా భావం కలిగి ఉండాలి**
**సీఐ మండల రాజు**



**ఏటూర్‌నాగారం, మే 30, ప్రభాతవార్త:**
ఏటూర్‌నాగారం బ్లెడ్ డోనర్స్ చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలు అభినందనీయమని, యువత సామాజిక సేవా భావం కలిగి ఉండాలని ఏటూర్‌నాగారం సీఐ మండల రాజు అన్నారు. మండలంలోని గోగుపల్లి గ్రామానికి చెందిన మీస దేవయ్య అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఆ కటుంబానికి దాతల సహకారంతో ఏటూర్‌నాగారం బ్లెడ్ డోనర్స్ ఆధ్వర్యంలో రూ. 1 లక్షా 2 వేల చెక్కును సీఐ రాజు చేతుల మీదుగా మంగలవారం అందజేశారు. అనంతరం శివాపూర్ గ్రామంలో కేతిరి సుగుణకు అనే వికలాంగురాలికి 50 కేజీల బియ్యం, రూ. 2 వేల నగదు, అదే గ్రామానికి చెందిన మరో వికలాంగుడు యాలం రమేష్‌కు 50 కేజీల బియ్యం, రూ. 2 వేల నగదును సీఐ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏటూర్‌నాగారం బ్లెడ్ డోనర్స్ సభ్యులు సయ్యద్ వాహిద్, మెరుగు హరీశ్, బండపల్లి సంతోష్, వద్ది నరేష్, విజయ్‌భాస్కర్, సతీష్,సుమన్, ఎండి. రియాజ్, శివాపూర్ ఉప సర్పంచ్ రాణి, రవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని



**ములుగు, మే 30, ప్రభాతవార్త :**
ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం షెడూ ్యల్ ప్రకారం జూన్ 3వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లాలోని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించి విద్యార్థుల నమోదుకు కృషి చేయాలని ఆయన తెలిపారు. బడి ఈడు పిల్లలను సమీప బడిలో చేరి ్పంచాలని, గుణాత్మక విద్యను అందించాలని, సమాజ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని అన్నారు. అంగన్ వాడీ కేంద్రాలో 5 సంవత్సరాల పైబడిన పిల్లలను గురి ్తంచి పాఠశాలలో చేరి ్పంచాలని, విలేజ్ ఎడ్యుకేషన్ రిజిష్టర్ అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. 5వ తరగతి, 7వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను ఉన్నత తరగతుల్లో నమోదు అయ్యేలా చూడాలని, బాలికా విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని, బడిబయట పిల్లలను వంద శాతం పాఠశాలల్లో ఉండేలా చూడాలని ఆయన పేర్కొన్నారు. జూన్ 1 వ తేదీన సన్నాహక సమావేశం నిర్వహించుకోవడం, ప్రణాళిక తయారు చేసుకోవడం, బడిబాట నిర్వహణపై అవసరమైన కరపత్రాలు, బ్యానర్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. 3వ తేదీ నుండి 9వ తేదీ వరకు గ్రామంలోని అన్ని ఆవాస ప్రాంతాల్లో ప్రత్యేక నమోదు కార్యక్రమం నిర్వహించాలని, 12వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్ధారించిన రోజూ వారీ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. బడిబాట విజయవంతంగా నిర్వహించిన పాఠశాలలను జిల్లా స్థాయిలో 3, రాష్ట్ర స్థాయిలో 10 పాఠశాలలను ఎంపిక చేసి సన్మానించడం జరుగుతుందని డీఈఓ పేర్కొన్నారు. జూన్ 1వ తేదీన ఎస్ఎంసి సభ్యులు, తల్లిదండ్రులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాలు, ఆశ కార్యకర్తలతో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించి లక్ష్యాలను సాధించడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. 3వ తేదీ నుండి 9వ తేదీ వరకు ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు డోర్ డోర్ ప్రచార కార్యక్రమం, ఎస్ఎంసీ సభ్యులతో కలిసి ర్యాలీలు, బ్యానర్లు, పోస్టర్లు, కరపత్రాల పంపిణీ చేయాలన్నారు. మన ఊరు మన బడి, ఇంగ్లీషు మీడియం, ఎఫ్ఎల్ఎన్ తదితర విషయాలపై ప్రజలకు తెలియజేయాలని ఆయన తెలిపారు. సిడబ్ల్యూఎస్ఎన్ పిల్లలను గుర్తించి వారిని ప్రభుత్వ పాఠశాలలు, భవిత కేంద్రాలలో నమోదు చేయాలని, బాలకార్మికులను గుర్తించి పాఠశాలలో నమోదు చేసుకోవలని సూచించారు. విలేజ్ విద్యా రిజిష్టర్‌ను నవీకరణ చేయాలని, సంసిద్ధతా కార్యక్రమాలు చేపట్టాలని డీఈఓ పేర్కొన్నారు.

## కలెక్టర్ కార్యాలయ స్థలాన్ని పరిశీలించిన సత్యవతి రాథోడ్



**ములుగు, మే 30, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా పర్యటనలో భాగంగా గట్టమ్మ దేవాలయంలో రాష్ట్ర స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ గట్టమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ములుగు జిల్లాలో నూతన నిర్మించనున్న సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయం స్థలాన్ని మంగళవారం పరిశీలించారు. ఆమె జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, ఐటిడిఏ పీఓ అంకిత్, ఎస్పీ గౌస్ ఆలంతో కలిసి భవన నిర్మాణ స్థలం మ్యాప్‌ను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై కాంప్లెక్స్ నిరా ్మణ ప్రత్యేకతలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 50 దరఖాస్తులు

**ములుగు, మే 29, ప్రభాతవార్త :**
కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్ సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 50 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో భ సమస్యలవి 24, పెన్షన్ 4, డబుల్ బెడ్రూం 4, ఇతర దరఖాస్తులు 18 రాగా అధికారులు స్వీకరించారు. ఈ కార్య క్రమంలో డిపిఎం గోవింద్ చౌహాన్, డిప్యూటి సర్వేయర్ రాజ నర్సయ్య, డిటిడిప దేశిరాం, లీడ్ బ్యాంకు మేనేజర్ రాజ్ కుమార్, జిల్లా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## 11 మంది విద్యార్థులకు గురుకుల సీట్లు

### ప్రధానోపాధ్యాయుడి కృషి ఫలితం

**ములుగు, మే 30, ప్రభాతవార్త :**



వెంకటాపూర్ మండలంలోని ఇంచెంచెరువు పల్లె ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు 11 మందికి గురుకుల స్కూల్ సీట్లు లభించాయి. 4వ తరగతి విద్యార్థులు మొత్తం 13 మంది గురుకుల ప్రవేశ పరీక్ష రాయగా అందులో 11 మంది విద్యార్థులకు వివిధ గురుకులాల్లో సీట్లు లభించాయి. ఆగె వంశీ కృష్ణ, ఆగె హారిక, జాటోతు ఆర్యన్, సిరికొండ సిద్ధార్థ, పెద్దోజు ప్రణేశ్, సపావట్ సాత్విక్, సపావట్ పల్లవి, బానోతు రాజ్ కుమార్, నూనావత్ వైష్ణవి, నూనావత్ సోని, కున్‌సోతు స్వాతికలు సీట్లు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు గజ్జెల రఘుపతి తెలిపారు. విద్యార్థులకు కోచింగ్ ఇవ్వడంతో మంచి ఫలితాలు సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

# అన్ని రంగాల్లో నర్సంపేట అభివృద్ధి



### ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

**నర్సంపేట, మే 30, ప్రభాతవార్త**
అన్ని రంగాల్లో నర్సంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళుతున్నామని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం నర్సంపేట నియోజకవర్గ స్థాయి అభివృద్ధిపై వరంగల్ జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో భాగంగా ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతోనే సమీక్ష సమావేశాన్ని నిర్వహించినట్లు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2 నుండి 22 వరకు దశాబ్ది ఉత్సవాల ఏర్పాటు చేశామన్నారు. రాభోవు 21 రోజుల దశాబ్ది ఉత్సవాల ప్రణాళిక, తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలతో లబ్ధిదారుల పండుగ, నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధిస్తున్నామని నర్సంపేటకు గోదావరి నది జలాలు తెచ్చామని, ఎండాకాలంలో కూడా వానాకాలం వలె పంటలు పండించిన ఘనత తెలంగాణదే అన్నారు.

**కలెక్టర్ మాట్లాడుతూ....**
నర్సంపేట పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై పురోగతి, కొనసాగుతున్న కుమ్మరి కుంట పార్కు, పాకాల ఆడిటోరియం, నగర సుందరీకరణ పనులు, ఎమ్మెల్యే పెద్ది చొరవతో నర్సంపేటకు ప్రత్యేకంగా అంబేద్కర్ భవనం, అధునాతన దోబి ఘాట్, కుల ఆత్మ గౌరవ కమ్యూనిటీ భవనాలు, పెండింగ్‌లో ఉన్న పనులన్నీ తొందరగా పూర్తి చేయాలని రివ్యూలో అధికారులకు సూచించారు.

**సీపీ మాట్లాడుతూ....**
ముఖ్యమంత్రి కేసిఆర్ ఈ నెల 25వ తేదిన సెక్రటరీయట్‌లో కేబినెట్ మీటింగ్ నిర్వహణ, తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలపై పోలీస్ శాఖకు దిశా నిర్దేశం చేశారు. పోలీస్ శాఖ మంత్రి గ్రామంలో నిర్వహించే కార్యక్రమల్లో మమేకమవుతన్నారు. గత 9 సంవత్సరాలలో సాధించిన పురోగతి ప్రజలందరికీ తెలుసన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ప్రతి డిపార్టుమెంట్‌లో ఎంతో అభివృద్ధి సాధించామన్నారు. పోలీస్‌శాఖ, స్థానిక ప్రజాప్రతినిధులతో సమ్వయం చేసుకుంటూ ముందుకు వెళుతుంది. గ్రామాల్లో సమావేశాలు నిర్వహిస్తామన్నారు. వాటికి నేను కూడా హాజరై అక్కడి సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తామన్నారు.

## దేవస్థానవ్యవసాయ భూములు కౌలుకు వేలం

**భీమదేవరపల్లి ప్రభాతవార్త మే 30:**
వీరభద్ర స్వామి ఆలయ వ్యవసాయ భూములు కౌలం వేలం పాట ఆలయ ఈవో కిషన్ రావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. సర్వేనెంబర్ 28, 29 నాలుగు ఎకరాల 36 గుంటలు 14 వేల రూపాయలకు మంగ రవీందర్ సర్వే నంబర్ 12/21 ఏకురం 4600 రూపాయలకు చెంగల కొమురయ్య, సర్వే నంబర్ 40 ఎకరం 3000 రూపాయలకు మాలోత్ బలరాం వేలం పాట ద్వారా పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మాడిశెట్టి కుమాస్వామి, అభివృద్ధి కమిటీ సభ్యులు ఏల్లూరి ప్రభాకర్, ఆకుల పద్మిని, భూక్యా తులస్య, మెట్టు సురేందర్, బైక్ అండ్ ఎల్లయ్య, కుక్కల ఓదెలు, ఎలబోజు వెంకన్న, నాగరబోయిన రవి, రంగు రాజయ్య, నాగపురి సతీష్, మఠం శ్రీశైల, మాడిశెట్టి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

### బాధితులకు న్యాయం

# జరిగేవిధంగా పనిచేయాలి

### జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్

**మహబూబాబాద్, మే30, ప్రభాతవార్త**
నేరస్థులకు శిక్షపడేలా చేస్తూ బాధితులకు న్యాయం చేకూర్చవిధంగా పనిచేయాలని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ అన్నారు. మంగళవారం టౌన్‌పోలీస్‌స్టేషన్‌లో పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఎస్పి మాట్లాడుతూ.. జూన్ 2నుండి 22 వరకు జరుగబోయే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాల సందర్భంగా ఇప్పటివరకు జిల్లాపోలీస్‌శాఖ సాదించిన విజయాలను, ఏర్పాటు చేసిన కార్యక్రమాల గురించి ప్రజలకు తెలిసేవిధంగా ప్రణాళిక తయారుచేయాలని అధికారులకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్‌శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను గురించి, నేరాలను అదుపుచేయడానికి అవలంభిస్తున్న విదివిదానాలను చాటిచెప్పేవిధంగా ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. స్టేషన్‌లో ఉన్న పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి అందికారులందరు కృషిచేయాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. షీటీమ్స్ ఆవశ్యకత, సైబర్‌క్రైమ్స్, అక్రమ మానవ రవాణ వంటి అంశాలపై అన్ని పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రతి కేసులో సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు అండగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి జోగుల చెన్నయ్య, ఇంచార్జ్ డిఎస్పి రమణబాబు, తొర్రూరు డిఎస్పి రఘు, సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# వర్షాకాలం ముంచుకోస్తుంది ముందస్తు చర్యలు ఏవి

## పాలకవర్గం మొద్దు నిద్రతో నగర ప్రజల అవస్థలు

## వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు



**వరంగల్ ప్రభాతవార్త మే 30:**
వర్షాకాలం ముంచుకోస్తున్నా గ్రేటర్ వరంగల్ పాలక వర్గం ముందస్తు చర్యలు తీసుకోకాండా మొద్దు నిద్ర పోతుందని వరంగల్ తూర్పు బజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. సోమవారం తెల్లవారు జామున కురిసిన వర్షానికి నగరంలోని జలమయం అయిన నాళాలు లోతట్టు ప్రాంతాలను తూర్పు బిజెపి శ్రేణులతో పర్యటించారు. ఈ సందర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ చిన్న వర్షానికి నగరంలోని 21వ డివిజన్లో అనేక మురికి కాలువలు ఉప్పొంగి పొర్లిదాంట్లో ఉన్న చెత్తా చెదారతో బురద మయమై ఇళ్లల్లోకి వచ్చిందని అన్నారు. దీంతో ఇంటి యజమానులు ఇంట్లో ఉన్న గృహినిలో అనేక కష్టనష్టాలు ఓర్చి శుభ్రపరయడానికి ఒక రోజు గడుస్తుందని, మున్సిపాలిటీ నగరపాలక సంస్థ పాలకవర్గ నిర్లక్ష్యం వల్ల ఇది అనేక సంవత్సరాలుగా జరుగుతున్న ప్రక్రియ అన్నారు. బల్దియా అధికారులు సరైన సమయంలో ఈ ఎండాకాలం మే నెల్లోనే ఆ మురికి కాలువలో ఉన్న చెత్త చెదారం మొత్తం తొలగించి వాటిని దూరప్రాంతాలకు తరలిస్తే ఇలాంటి పరిస్థితి ఉండేది కాదన్నారు. వర్షాకాలంలో వరదలు వచ్చినప్పుడు నీటి ప్రవాహము సరైన మార్గంలో ప్రవేశించి ఎవరికి ఇబ్బందులు లేకుండా ఉంటుందని దీనివల్ల ఈ బురద కారణంగా ఈ కాలంలో లార్వా అభివృద్ధి చెంది దోమల ఎదుగుదల ఎక్కువగా ఉండి అనేకమంది వర్షాకాలం ప్రారంభంలోనే రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా నగరపాలకుల నిర్లక్ష్యం గత కౌన్సిల్ సమావేశంలో దీని మీదనే నిర్ణయం తీసుకొని వెంటనే కార్యక్రమం చేపట్టాల్సి ఉండేదని వరంగల్ లో ఉండేటువంటి కార్పొరేటర్ల నిర్లక్ష్యం కారణంగా ఈ పని ఇంకా మొదలే కాలేదని అన్నారు ఇది మొదలైన తర్వాత ఎన్ని రోజులకు పూర్తి అవతుందో తెలియదని ప్రజలను



ఇబ్బందులు గురిచేస్తున్న ఈ పాలకవర్గం నిర్లక్ష్యాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. వెంటనే ఈ నాలాలలోని చెత్తంతా తీసి దూరప్రాంతాలకు తరలించాలని వర్షాకాలంలో ప్రజలందరికీ ఇబ్బందులు లేకుండా చూడాలని లేనిపక్షంలో వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ విషయంపై మున్సిపల్ కార్పొరేషన్, మేయర్ తక్షణమే స్పందించి సమీక్ష సమావేశం నిర్వహించి మేయర్ పర్యవేక్షణలో పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేవారు. ఈ విషయంపై మున్సిపల్ కార్పొరేషన్, మేయర్ తక్షణమే స్పందించి సమీక్ష సమావేశం నిర్వహించి మేయర్ పర్యవేక్షణలో పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్, పోలేపాక మార్టిన్ లూథర్, సముద్రాల పరమేశ్వర్, బైరి మురళి కృష్ణ, అపురూప రజినిష్ నేత, చింతం రాజు, ధర్మపురి రామారావు తదితరులు పాల్గొన్నారు.




# దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

## జడ్పీ ఛైర్మన్ మారెపల్లి సుధీర్ కుమార్



**భీమదేవరపల్లి ప్రభాతవార్త మే30:**
తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను సమన్వయంతో విజయవంతం చేయాలని జడ్పీ ఛైర్మన్ మారెపల్లి సుధీర్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలంయంలో ఎంపిడవో ఎల్ బాస్కర్ ఆధ్వర్యంలో ఎంపిపి జక్కుల అనిత రమేశ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిదిగా జడ్పి ఛైర్మన్ మారెపల్లి సుధీర్ కుమార్ పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్టంలో 20రోజులు జరిగే దశాబ్ది ఉత్సవాలను మండల గ్రామ అధికారులు సర్పంచులు ఎంపిటిసిలు ప్రజా ప్రతినిధులు ప్రజలతో మమేకమై సమన్వయంతో విజయవంతం చేయాలని అన్నారు. ఈ కర్యాక్రమంలో ఎమ్మార్వో హరికృష్ణ నాయక్, ఎల్కతుర్తి సిఐ ప్రవీణ్, ముల్కనూర్ ఎస్సై మహెందర్, వైస్ ఎంపిపి ఎజ్రా, జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు మండల సురేందర్ గ్రామ కార్యదర్శులు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ రీజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత చేయాలి

**హసన్‌పర్తి ప్రభాతవార్త మే 30:**
ఎస్సీ రీజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధనకై జూన్ 4న జరుగు ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని మహాసభ కరపత్రం హనుమకొండ జిల్లా హసన్పర్తి మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎం.ఎస్.పి జాతీయ నాయకులు వేల్పుల సూరన్న మాట్లాడుతూ గత 29 ఏళ్లుగా మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ కోసం రాజీలేని పోరాటం చేస్తున్నాం. ఈ తరుణంలో మాదిగ ప్రజలను ఏకం చేసి ప్రజా ఉద్యమాన్ని ఉవ్వెత్తిన రగిలించి ఇంతటి సుదీర్ఘమైన దండోరా ఉద్యమానికి న్యాయమైన ముగింపును సాధించుకో వాల్సిన అవసరం ఉన్నది. రాజ్యాంగ ఫలాలుగా అందుతున్న ఎస్సి రిజర్వేషన్లు ఎస్సీలలో ఉన్న అన్ని కులాలకు చలో ప్రతిపాదన లభించాలి అనేదే దండోరా ఉద్యమ ఆశయం. జనాభా ప్రతిపధికంగా రిజర్వేషన్ లేకపోవడం వలన మాదిగలు తీవ్రంగా నష్టపోతున్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమం చివరి ఘట్లానికి చేరుకుంది, ఈ నేపథ్యంలో హైదరాబాద్ కేంద్రంగా మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నాం. దానిలో



భాగంగానే జూల్లా మహాసభను విజయవంతం చేయాలని కోరుతున్నాం. ఈ సమావేశంలో ఎం.ఎస్.పి హనుమకొండ జిల్లా ఇంచార్జ్ మంద రాజుమాదిగ, కో కన్వీనర్ రాజారపు బిక్షపతి మాదిగ, ఎం.ఈ.ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ మంద రాజమాదిగ ఎం.ఎస్.పి హసన్పర్తి మండల నాయకులు నమిండ్ల సూర్యం మాదిగ, రేణిగుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ, మంద వీరస్వామి మాదిగ, వేల్పుల స్వామి మాదిగ, తాళ్ల తిరుపతి మాదిగ, వి.హెచ్.పి.ఎస్ గణేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ ప్లాట్లతో ఇబ్బందులు



**ఖిలావరంగల్, మే30, ప్రభాతవార్త**
గ్రేటర్ వరంగల్ నగర పరిధిలోని పలు డివిజన్‌లలో ఖాళీ ప్లాట్లలలో పెరిగిన పిచ్చిమొక్కలు, చెత్తతో పక్కన నివసించే వారికి తీవ్ర ఇబ్బంది అవుతుందని వారు ఆరోపిస్తున్నారు. శివనగర్‌లోని 34వ డివిజన్‌లోని నవజ్యోతిలైన్‌లో ఉన్న ఖాళీ స్థలాలపై పలుమార్లు మున్సిపల్ అధికారులు, సిబ్బందికి చెప్పినా ఫలితం లేదన్నారు. ఇప్పటికే పాములు, దోమలు, ఇతర క్రిమికీటకాలతో ఉండలేకపోతున్నామని అప్పుడప్పుడు పాములు కూడా వస్తున్నాయని దీంతో భయాందోళనకు గురవుతున్నామన్నారు. ఖాళీ ప్లాట్లలో పెరిగిన పిచ్చిచెట్లతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. అధికారులు వెంటనే స్పందించి ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేసి శుభ్రం చేయించాలని వారు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే ఆరూరికి కృతజ్ఞతలు

## రైతు బంధు సమితి కోఆర్డినేటర్ మునిగాల సంపత్



**ఐనవోలు ప్రభాతవార్త మే 30:**
మండల రైతు బంధు సమితి కోఆర్డినేటర్ నియామకానికి సహకరించిన వర్ధన్న పేట ఎమ్మెల్యే వరంగల్ జిల్లా బిఆరెస్ అధ్యక్షులు ఆరూరి రమేశ్ కు మునిగాల సంపత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్బంగా అమన మాట్లాడుతూ మండల గ్రా మానికి చెందిన తనకు ఈ అవకాశం రావడం సంతోషంగా ఉందని అన్నారు. గతంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షునిగా, మల్లన్న ఆలయ చైర్మన్‌గా పనిచేశానని పార్టీ నియమ నిబంధనలకు లోబడి ఎలాంటి బాధ్యతలు ఇచ్చిన క్రియాశీలకంగా పని చేశానని అన్నారు. బిఆరెస్ పార్టీలో అంకిత భావంతో పనిచేస్తే అవకాశాలు గౌరవం తప్పకుండా వస్తాయని నా నియామకమే అందుకు సమాధానం అన్నారు. తనపై నమ్మకంతో అప్పజెప్పిన ఈ బాధ్యతను నిజాయితీగ పెద్దలు ఆశీస్సులతో నిర్వహిస్తానని అన్నారు. ఈ అవకాశానికి సహకరించిన డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్రావు, ఎంపీపీ మార్నేని మధుమతి, జడ్పీ వైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు మండల జిల్లా రాష్ట నాయకులకు ప్రత్యేక కృతజ్జతలు తెలిపారు.

# రెడ్డిల ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

## అధ్యక్షుడు నోముల షణ్ముఖ రెడ్డి

**మామునూర్ ప్రభాతవార్త మే 30:**
ఖిలా వరంగల్ మండలం 43వ డివిజన్ లోని మామునూరు గ్రామంలో స్థానిక రెడ్డి సంఘం అధ్యక్షుడు నోముల షణ్ముఖ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రెడ్డిల ఆత్మీయ సమ్మేళనం గోడ పోస్టర్ ను ఆవిష్కరించారు. రాష్ట్ర రెడ్డి జాక్ ఆధ్వర్యంలో జూన్ 1వ తేదీన మడికొండలో నిర్వహించే రెడ్డిల ఆత్మీయ సమ్మేళనానికి రెడ్డిలు భారీ ఎత్తున తరలి రావాలని పిటుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కుల సంఘాల నాయకులు ఊకంటి వనం రెడ్డి, రేగూరి లక్ష్మారెడ్డి, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, కంకణాల సంపత్ రెడ్డి, మాది రెడ్డి, కిషన్ రెడ్డి, నోముల రాజమత్తారెడ్డి, రేగూరి రఘు కుమార్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాజెరెడ్డి, రమణారెడ్డి,రాజగోపాల్ రెడ్డి, రాజెరెడ్డి రవీరదర్ రెడ్డి పాల్గొన్నారు.



# సమస్యలు పట్టించుకోని కార్పోరేటర్లు

**ఖిలావరంగల్, మే30, ప్రభాతవార్త**
మున్సిపాలిటి పరిధిలోని ఏకశిలానగర్ 33,39 డివిజన్‌లను కలిపే ప్రధాన రహదారి డ్రైనేజి వ్యవస్థ సరిగా లేదని, రాత్రి కురిసిన చిన్నపాటి వర్షానికే రహదారిపై మురుగునీరు నిలువడంతో నరకయాతన అనుభవిస్తున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. రెండు డివిజన్‌లలో కార్పోరేటర్‌లకు పలుమార్లు విన్నవించినా ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ ఏ ఒక్క కార్పోరేటర్ ముందుకు రాకుండా చోద్యం చూస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఏకశిల నగర వాసులైన తమ సమస్యను పరిష్కరించడంలో ఓటువేసిన నాయకులే నిర్లక్ష్యం వహిస్తే ఎవరికి చెప్పాలని వారు ప్రశ్నిస్తున్నారు. వర్షాకాల సీజన్ సమీపిస్తుందని ఇప్పటికైనా అధికారులు, కార్పోరేటుర్లు, స్థానిక ఎమ్మెల్యే చొరవతీసుకొని సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు వేడుకుంటున్నారు.



# దశాబ్ది ఉత్సవాల నిర్వహణపట్ల అధికారులు కంకణబద్ధులై పనిచేయాలి

**-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణపట్ల జిల్లా వ్యాప్తంగా కేటాయించిన ప్రత్యేక అధికారులు కంకణబద్ధులై పనిచేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సూచించారు. ఈసందర్భంగా కలెక్టర్ శివలింగయ్య ప్రత్యేక అధికారులతో ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సమీక్ష సమావేశాలు, టెలీకాన్ఫరెన్స్‌లు నిర్వహించి రాష్ట్ర అవతర దశాబ్ది ఉత్సవాల నిర్వహణ విజయవంతంకోసం పనిచేయాలని అధికారులకు సూచించారు.



ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్న సౌకర్యాల గురించి క్షేత్రస్థాయిలో ఫ్లెక్సీల రూపంలో సోషల్‌మీడియా ద్వారా గ్రామస్థాయిలో అందరికి తెలిసేవిధంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. అలాగే దశాబ్ది ఉతనసవాల విధులకు కేటాయించిన ఉద్యోగులు విధులలో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారులు వేడుకలు జరిగే ప్రదేశాలను గుర్తించారు. ఈసందర్భంగా జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్టు అధికారి, మండలస్థాయి గ్రామస్థాయి అధికారులు పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారిశుధ్యం, తాగునీటి వసతి, కుర్చీలు, టెంట్లు తదితర సదుపాయాల కల్పనకోసం ఏర్పాట్లు చేశారు.

# కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బీజేపీని ఓడించాలి



**రఘునాథపల్లి, మే30 ప్రభాతవార్త :**
కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాల వర్గాన్ని అవలంభిస్తున్నదని రాబోయే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని సీఐటీయు మండల కన్వీనర్ పొదల నాగరాజు పిలుపునిచ్చారు. మంగళవారం సీఐటీయు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన సీఐటీయు జెండాను ఆవిష్కరించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మతోన్మాదమే ఏజెండాగా అధికారంలోకి వచ్చిన బీజేపీ కేంద్ర ప్రభుత్వం దళితులు, గిరిజనులు,మహిళలపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలకు సవరణలు చేస్తూ పెట్టబడుదారులకు బహుళ జాతి కంపెనీల పారిశ్రామిక వేత్తలకు యాజమాన్యాలకు అనుకూల చట్టాలు తీసుకవస్తున్నారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా విధానాల ఫలితంగా దేశంలో ఉద్యోగ, కారినమకుల భద్రత కరువైందని అన్నారు. ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టి భవిష్యత్‌లో కార్మికులందరిని ఏకంచేసి వారి హక్కుల సాధన కొరకు ఐక్య పోరాటం నిర్వహిస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో హమాలీ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బైరగోని బాలయ్య, సీఐటీయు మండల కమిటీ సభ్యుడు కదారి యాదగిరి, కదారి అంజనేయులు, శాద వెంకటయ్య, ముప్పిడి వీరస్వామి, వెంకట్‌నర్సు, ఉప్పలయ్య, ఆవుల రమేష్, అబ్బాస్ పాల్గొన్నారు.

## సీఐటీయు ఆవిర్భావ స్ఫూర్తితో ఐక్యపోరాటాలు నిర్వహించాలి



**పాలకుర్తి, మే30 ప్రభాతవార్త :**
సీఐటీయు ఆవిర్భావ స్ఫూర్తితో ఐక్య పోరాటాలు నిర్వహించాలని సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న అన్నారు. సీఐటీయు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మండలకేంద్రంలో సీఐటీయు జెండా ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ కార్మికవర్గ ఐక్యతను విచ్చిన్నం చేసి మతతత్వ శక్తులను ఓడించాలని అన్నారు. అన్ని రకాల దోపిడీ అణచివేతలను అంతం చేయాలనే లక్ష్యంతో కార్మిక వర్గం శ్రమజీవుల అందరిని ఏకం చేయాలని, లక్ష్యంకోసం సీఐటీయు పనిచేస్తుందన్నారు. మతన్మోద ఎజెండాతో అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం దళితులు, గిరిజనులు, మహిళలపై అణచివేత దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల ఫలితంగా దేశంలో రాష్ట్రంలో ఉద్యోగ, కార్మికులకు భద్రత కరువైందని అన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సోమయ్య, సమ్మయ్య, ఆంజనేయులు, బి.యాకయ్య, ఎండి.మైబు, నాగన్న, గుంషా, అబ్బాస్, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ ప్రథమ సంవత్సర ప్రవేశాల కౌన్సిలింగ్‌కు ఆహ్వానం

**- ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.హరిప్రియ**

**జనగామటౌన్, మే30 ప్రభాతవార్త :**
జనగామ జిల్లాలోని శామీర్‌పేట ప్రసాద్ ఇంజనీరింగ్ కళాశాలలోగల తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల నందు డిగ్రీ ప్రథమ సంవత్సరం మొదటి దఫాలో ఎంపికైన విద్యార్థినులకు కౌన్సిలింగ్‌కు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.హరిప్రియ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ మ్యాథ్స్, బీఎస్సీ లైఫ్ సైన్స్ గ్రూప్, బీఎ,బీకాం గ్రూపులలో ప్రవేశానికి అర్హత సాధించిన విద్యార్థినులు కౌన్సిలింగ్‌కు హాజరు అయ్యే సమయంలో కళాశాలకు అసలు ధ్రువీకరణ పత్రాలు పదవ తరగతి మార్కుల జాబితా, ఇంటర్ మార్కుల జాబితా, టీజీయూసీసెట్ హాల్‌టికెట్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్‌కార్డు, 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు స్టడీ, కండక్ట్ ధ్రువీకరణ పత్రాలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు-5 లతో జూన్ 1వ తేదీనుంచి 12వ తేదీ వరకు కళాశాలలో సంప్రదించాలని కోరారు.

## ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు సీజ్



**రఘునాథపల్లి, మే30 ప్రభాతవార్త :**
మండలంలోని గబ్బెటకు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా మూడు ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న సమాచారంతో స్థానిక పోలీసులు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేవరుప్పుల మండలం కోలుకొండ వాగునుంచి మూడు ట్రాక్టర్లతో గబ్బెట గ్రామానికి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు పోలీసులు రామన్నగూడెం గ్రామం వద్ద ఇసుకట్రాక్టర్లను ఆపి విచారించగా వారివద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో దేవరుప్పుల మండలం కోలుకొండ గ్రామానికిచెందిన భాషంపల్లి సందీప్, జూకంటి సంపత్, జూకంటి రమేష్‌లను అదుపులోకి తీసుకుని అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను సీజ్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీనిపై కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# జనగామ వార్త

## వనితక్లబ్ గ్రేటర్ జనగామ ఆధ్వర్యంలో నగదు పారితోషికం



**జనగామ కల్చరల్, మే30 ప్రభాతవార్త :**
జనగామ చార్టర్ కార్యదర్శి గంగిశెట్టి అనుజ జన్మదినం సందర్భంగా కాలేజి టాపర్‌కు ఉన్నత చదువుల నిమిత్తం మంగళవారం ఆర్థికసాయం అందచేశారు. ఈసందర్భంగా ఐపీసీ, క్లబ్ ఎక్స్టెన్షన్ చైర్మన్ డా.గంగిశెట్టి ప్రమోద్‌కుమార్ అనూజ మాట్లాడుతూ అనుజ జన్మదిన సందర్భంగా స్థానిక గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో చదువుతున్న కాలేజీ టాప్‌కు ఉన్నత చదువుల నిమిత్తం రూ.5వేలు అందించామన్నారు. ఈసంద ర్భంగా వనిత క్లబ్ గ్రేటర్ ఆధ్వర్యంలో ఎన్నెన్నో సేవాకార్యక్రమాలు చేస్తుంటామని, ఎవరైనా పేదవారు ఉంటే వారి ఉన్నత చదువుల గురించి తమను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ మాధంశెట్టి వరూధిని, కార్యదర్శి గంగిశెట్టి అనూజ, కోశాధికారి పులిగిల్ల నాగమణి, వాసవిక్లబ్ గ్రేటర్ జనగామ అధ్యక్షులు గట్టు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంజిబాబు కుటుంబానికి ఆర్థికసాయం



**చిల్పూర్, మే30 ప్రభాతవార్త :**
చిన్నపెండ్యాల గ్రామంలో సోమవారం మరణించిన తాళ్లపల్లి అంజిబాబు కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి రూ.6వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈసందర్భంగా ఆర్థికసాయం అందచేసిన వారిలోతాళ్లపల్లి గంగరాజు, తాళ్లపల్లి వెంకటేశ్, బాణాల శ్రీనివాస్, కూతాటి రాజేందర్, తాళ్లపల్లి రాజు, తాళ్లపల్లి నాగరాజు ఉన్నారు. తమ కుటుంబానికి సహాయ సహకారం అందించినందుకు గాను అంజిబాబు కుటుంబ సభ్యులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.

## రైతువేదిక వద్ద దశాబ్ది ఉత్సవాలు

**చిల్పూర్, మే30 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో మూడు గ్రామాల నుంచి జూన్ 3వ తేదీన రైతువేదిక ఉత్సవాలకు లింగంపల్లి, శ్రీపతిపల్లి, కొండపూర్ గ్రామాల నుంచి రైతులు అధికసంఖ్యలో వచ్చి వారికి తగిన ఎరువులు, పంట గురించి తెలుసుకోవాలని అధికారులు సూచించారు. అలాగే రైతు వేదికలో జరిగే రైతు ఉత్సవాలకు రైతులు అధికసంఖ్యలో తరలి విజయవంతం చేయాలని, రైతులకోసం భోజన ఏర్పాట్లు కూడా చేయడం జరుగుతుందని తెలిపారు.



# కార్యకర్తలే కాంగ్రెస్‌కు కొండంత అండ

-పార్టీ బలోపేతానికి అందరూ బాధ్యత వహించాల్సిందే

-రాబోయేది కాంగ్రెస్ రోజులే ధైర్యంగా ఉండాలి

-ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్‌కుమార్



**మేడారం, ప్రభాతవార్త :** కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి కొండంత అండగా ఉంటుందని ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్‌కుమార్ అన్నారు. గ్రామాల వారీగా పర్యటించిన తరువాత తాడ్వాయి మండలంలో మండల పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజ్ అధ్యక్షతన కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా పైడాకుల అశోక్‌కుమార్ మాట్లాడుతూ .. మారుమూల గ్రామాల నుండి జిల్లా స్థాయి వరకు ప్రతి కార్యకర్తకు వెన్నంటి నడుస్తామని, ఎవ్వరూ కూడా అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. తెరాస ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమిటో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి నాయకుడు కార్యకర్తలను వెంటేసుకుని గ్రామాల వారీగా అవగాహన కల్పిస్తూ పార్టీని బలోపేతం చేయాలన్నారు. రాబోయేది కాంగ్రెస్ రాజ్యమే అందరూ ధైర్యంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలకు కష్టాలు తొలగాయని రాబోయేది మంచి రోజులేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పులి సంపత్‌గౌడ్, పాక సాంబయ్య, జిల్లా సీనియర్ నాయకులు పీరీల వెంకన్న, సీనియర్ నాయకులు ఆషాడపు మల్లయ్య, బ్లాక్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం.డీ ముజాఫర్ హుస్సేన్, యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ పోడి సతీష్‌కుమార్, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదురుకోళ్ళ తిరుపతి, నాలుగు మండలాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగా కళ్యాణి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోలెబోయిన సృజన, నర్సాపురం, రంగాపురం, తంబాపురం, లింగాల, గ్రామాల సర్పంచ్‌లు, సీనియర్ నాయకులు దన్నూరి కొమురయ్య, ఇర్ప సూర్యనారాయణ, పాలకుర్తి రవీందర్‌గౌడ్, పాక రాజేందర్, రంగనబోయిన జగదీష్, ఎం.డీఖలీల్, సింగిల్‌విండో డైరెక్టర్ యానాల సిద్దిరెడ్డి, పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న బడిబాట కార్యక్రమం




**వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త:** పాఠశాలల రీ ఓపెనింగ్ దగ్గర పడుతుండటంతో బడిబాట షెడ్యూల్, మార్గదర్శకాలను పాఠశాల తెలంగాణ విద్యాశాఖ విడుదల చేశారు. ప్రభుత్వ బడులను మరింత బలోపేతం చేయడం, అడ్మిషన్ల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా జూన్ 3 నుంచి 17 వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ ఏడాది 2023-24 విద్యార్థుల నమోదుపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇప్పటికే దీనికి సంబంధించిన మార్గదర్శకాలను అన్ని జిల్లాల విద్యాధికారులకు పంపించారు. ఈ సారి ఎక్కువ మంది విద్యార్థులను బడిలో చేర్చాలని, చదువుకు దూరమైన పిల్లలను స్కూల్‌లో చేర్చనున్న ఉపాధ్యాయులు.

## అధికారుల నిర్లక్ష్యం వల్లే ధాన్యం తరలింపు ఆలస్యం



**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:** రబి సీజన్ కోతల మొదలు పెట్టి నెల రోజులు దాటినప్పటికి ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో అధికారుల నిర్లక్ష్యం వల్లేనని సిపిఎం మండల కార్యదర్శి దావూద్ రైతులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ 50% ధాన్యం కూడా తరలించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు వేసవి తీవ్రత, మరోవైపు వర్షాకాలం ప్రారంభంతో రైతులు అల్లాడుతుంటే లారీలు మిల్లుల వద్ద కాళీ కావడం లేదని వంకతో లారీల కొరత ఏర్పడి, మంగళవారం ఉదయం కురిసిన అకాల వర్షంతో రైతులు దిగాలు చెందుతున్నారని, ఆరుకాలం పండించి చేతికి వచ్చిన పంట చేయి జారిపోతుందేమోనని దావూద్ అధికారుల నిర్లక్ష్యాఇన్న దుయ్యబట్టారు. వెంటనే కలెక్టర్ ప్రత్యేక దృష్టి రైతులపై సారించి లారీల కొరతను నివారించి రైతులను ఆదుకోవాలని దావూద్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో వసంత మహేష్, చిక్కుల విజయ్, జనగం లక్ష్మయ్య, కుమ్మరి సమ్మయ్య, గోగు బాబు, కుమ్మరి రమేష్, కొండ గొర్ల రంజిత్, కొండ గొర్ల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి


-మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అభినవ్

**కన్నాయిగూడెం ప్రభాతవార్త:** కన్నాయిగూడెం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అభినవ్ బృందం ఆధ్వర్యంలో డెంగ్యూ మలేరియా జ్వరాలపై సర్వే నిర్వహించి రక్త నమూనాలను పరిశోధించారు. గుట్టల గంగారం గ్రామంలో నిర్వహించిన ఈ సర్వేలో గ్రామస్తుల నుండి రక్త నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు వ్యాధుల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని పరిసరాల్లో నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని అన్నారు. జ్వర లక్షనాలు కనిపిస్తే మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లేదా స్థానిక పల్లె దవాఖానాలను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గిరి, ఫార్మసిస్ట్ గంగాధర్, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



పాలకుర్తి వార్త

## మంత్రి సత్యవతి రాథోడ్‌ను కలిసి యువజన నాయకులు



**ములుగు, మే 30, ప్రభాతవార్త :** ములుగు జిల్లా ఇంచార్జీ మంత్రి సత్యవతి రాథోడ్‌ను యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కోగిల మహేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ రమేష్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల నియామకమైన బిఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు ములుగు జిల్లా కు విచ్చేసిన మంత్రి సత్యవతి రాథోడ్‌ను కలిసి శాలువా కప్పి, బొకె అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పటిష్టతకు యువత కృషి చేయాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ఫలాలను ప్రతి ఇంటికి చేరవేయాలని ఆమె సూచించారు. రాజకీయాల్లో కష్టించి పనిచేసిన వారికి సిఎం కేసిఆర్ తగిన ప్రాధాన్యత ఇస్తున్నారని, అనేక మంది విద్యార్థి నాయకులకు కార్పోరేషన్ చైర్మన్‌లుగా చేశారని తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు ఉన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

-బిఆర్ఎస్ పార్టీ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి



**వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త:** రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సావలు జూన్ 2 నుంచి జూన్ 23వ తేదీ వరకు ఒక ఎ ం డ ు గ ల గా నిర్వహించుకోవాలని మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ.. 21 రోజులపాటు తెలంగాణ సాధించిన విజయాలను ప్రజలకు తెలిసేలా ఉత్సవాలు నిర్వహించాలని మండల ప్రజా ప్రతినిధులకు అధికారులకు సూచించారు. మండలంలో ప్రతి పల్లెలో వేడుకలు జరగాలని, గ్రామసభలు పెట్టి ప్రగతి నివేదికలు చదివి ప్రజలకు వినిపించాలని అన్నారు. ప్రగతి ఫలాలు ప్రజలకు తెలిసేలా ర్యాలీలు మానవహారాలు నిర్వహించాలని సూచించారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించాలని తెలిపారు. తెలంగాణ 9ఏళ్ల విజయాలను ప్రతి ఒక్కరికి చెప్పేలా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని, అన్ని వర్గాల ప్రజలు ఈ వేడుకల్లో భాగ్యస్వామి అయేటట్లు ప్రణాళికతో ముందుకెళ్లాలని అన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# పండుగ వాతావరణంలో దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలి

## ప్రతి శాఖలో నాటి నేటి పరిస్థితులను వివరించాలి

## గ్రామీణ అవార్డులో అగ్రస్థానంలో తెలంగాణ

## తెలంగాణ రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్

*భూపాలపల్లి, మే30, ప్రభాతవార్త*



పండుగ వాతావరణంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని రాష్ట్ర గిరిజన మహిళ సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. మంగళవారం ఇల్లందు క్లబ్ హౌస్‌లో దశాబ్ది ఉత్సవాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంను సాధించి 9 సంవత్సరాల స్వయంపాలన పూర్తిచేసుకొని 10వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా జూన్ 2 నుండి 22 వరకు 21 రోజుల పాటు వైభవంగా దశాబ్ది ఉత్సవాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దశాబ్ది కాలంలో జరగని అభివృద్ధి 9 ఏళ్లలో సాధించటం జరిగిందని వివరించారు. నీటిపారుదల, విద్యుత్ రంగంలో సాధించిన విజయాల కారణంగా సాగు విస్తీర్ణం పెరిగిందని, పంజాబ్‌కు దీటుగా నేడు తెలంగాణలో వరి సాగు జరుగుతుందని, భూములకు భారమైన స్థాయిలో వరి పంట పండుతుందన్నారు. గతంలో ప్రభుత్వ వైద్య రంగంపై ఉన్న అపోహలను తొలగిస్తూ ప్రజలకు భరోసా కల్పించేలా వైద్య రంగం గణనీయంగా అభివృద్ధి చేశామని, ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజి, మాతా శిశు సంరక్షణ ఆసుపత్రులు, డయాలసిస్ కేంద్రాలు, డయాగ్నస్టిక్ హబ్, పల్లె దవాఖానల ద్వారా మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నామని, కంటి వెలుగు, కేసిఆర్ కిట్ వంటి అద్భుత కార్యక్రమాలను చేపడుతున్నామని వెల్లడించారు. త్రాగునీరు, విద్యుత్, విద్యారంగం, మున్సిపాలిటిలలో ప్రగతి సాధించామని, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డులలో తెలంగాణ రాష్ట్రం అధిక సంఖ్యలో అవార్డులను సొంతం చేసుకుందని అన్నారు. సీఎం కేసిఆర్ నాయకత్వంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయటం వలన ప్రతి రంగంలో తెలంగాణ అద్భుత ఫలితాలు సాధించి దేశంలో అగ్రగామిగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, కలెక్టర్ భవేశ్‌మిశ్రా, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి, అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్, డిఎఫ్ఓ లావణ్య, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణి, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## కోటి రూపాయలతో సర్కిల్ కార్యాలయం

*భూపాలపల్లి, మే30, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎండి క్వార్టర్స్ వద్ద కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన విద్యుత్ శాఖ సర్కిల్ కార్యాలయంను మంగళవారం జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకర్‌రావు, టిఎస్ ఎన్పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు, భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, కలెక్టర్ భవేశ్‌మిశ్రా ప్రారంభించారు. విద్యుత్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జన్మదిన వేడుకలు

*భూపాలపల్లి, మే30, ప్రభాతవార్త*



మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎంఎల్ఏ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జన్మదిన వేడుకలను మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు జరుపుకున్నారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంకు పట్టణ అద్యక్షుడు ఇస్లావత్ దేవన్ అధ్యక్షత వహించగా టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, ఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి పసునూటి రాజేందర్, జిల్లా కోశాధికారి వెన్నపురెడ్డి మహేశ్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి పోనగంటి శ్రీనివాస్, నాయకులు బౌతు రాజేష్, కంచర్ల సదానందం, కాగితోజు రమణాచారి, బుర్ర రజనీకాంత్, కేతిరి సుబాస్, చుంచుల మహేష్, రావుల శ్రీనివాస్, ఉస్మాన్, బౌతు రమేష్, బానోతు రాములునాయక్ పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడాకారులకు గోల్డ్, సిల్వర్ మెడల్స్

*భూపాలపల్లి, మే30, ప్రభాతవార్త*

సీఎం కప్ 2023 క్రీడా పోటీలలో ఆర్చరీ విభాగంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన క్రీడాకారులు గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించారు. కాటారం మండలంకు చెందిన టి రజిత 50 మీటర్ల కాంపౌండ్ ఈవెంట్‌లో గోల్డ్ మెడల్, 60 మీటర్ల రికర్వ్ ఈవెంట్‌లో సాహితి సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాట్స్ చైర్మన్ ఆంజనేయగౌడ్, జిల్లా యువజన, క్రీడల అధికారిణి బుర్ర సునితలు పతకాలు సాధించిన క్రీడాకారులను సన్మానించారు. ఎండి రియాజ్, ఎండి అంజద్‌పాష, శివసాగర్ పాల్గొన్నారు.



## గాయపడిన గీత కార్మికున్ని పరామర్శించిన నాయకులు

*భూపాలపల్లి, మే30, ప్రభాతవార్త*



భూపాలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన గుర్రం రవి తాటిచెట్టుపై నుండి గాయపడ్డాడు. కాగా గాయపడిన గీత కార్మికుడు పట్టణంలో చికిత్స పొందుతుండగా గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్, నాయకులు ఏరుకొండ సంపత్‌కుమార్, పెరుమాండ్ల తిరుపతి, గుర్రం సంపత్‌గౌడ్, కాసగాని సురేష్ తదితరులు పరామర్శించారు.

## విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు ఘన స్వాగతం



*భూపాలపల్లి, మే30, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సర్కిల్ కార్యాలయం ప్రారంభోత్సవంకు హాజరైన విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను గిరిజన విద్యుత్ ఉద్యోగుల యూనియన్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రారంభోత్సవానికి హాజరైన జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకర్‌రావు, టిఎస్ ఎన్పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావులకు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుగులోత్ నగేష్, బాదావత్ వెంకటరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ అధికారుల దాడులు వెంటనే అరికట్టాలి

*భూపాలపల్లి, మే30, ప్రభాతవార్త*




ఫారెస్ట్ అధికారుల దాడులు వెంటనే అరికట్టాలని, పెట్టిన కేసులను ఎత్తి వేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు. పట్టణంలోని కారల్‌మార్క్స్ కాలనీలో మంగళవారం జిల్లా కమిటీ సమావేశం మండల కార్యదర్శి వెలిశెట్టి రాజయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అనునిత్యం ఫారెస్ట్ అధికారుల దాడులు, దమనకాండ అదివాసులపై జరుగుతున్నాయన్నారు. పలిమెల మండలంలోని బొడ్డైగూడెంకు చెందిన రైతులు 20 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తుండగా సోమవారం ఫారెస్ట్ అధికారులు పోలీసుల అండతో ట్రాక్టర్‌ను అక్రమంగా పట్టుకొని తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. మండలంలోని దూదేకులపల్లి రేంజ్ పరిధిలోని వెన్నెలమడుగు ఆదివాసీ గూడెంపై గుడిసెలను కూల్చి డోజర్‌తో నెట్టివేయటం జరిగిందని ఆరోపించారు. అటవీశాఖ దాడులు ఆగని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని సాయిలు హెచ్చరించారు. నాయకులు శ్రీకాంత్, శేఖర్, శ్రీధర్, కిట్టు, రమేష్ పాల్గొన్నారు.

## నైన్‌పాకలో ఘనంగా సామూహిక కుంకుమార్చన పూజలు

*చిట్యాల, మే 30, ప్రభాతవార్త*



మండలంలోని నైన్‌పాక గ్రామంలో శ్రీ రామకృష్ణ పరమహంస భజన మందిర 22వ వార్షికోత్సవం సందర్భంగా శాంతి హోమం, సామూహిక కుంకుమార్చన పూజలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తొట్ల లక్ష్మీ-ఐలయ్య, కంచర్ల రమేష్, మారెళ్ల రఘుపతి రెడ్డి, మారెళ్ల దేవేందర్ రెడ్డి, నూక వీరయ్య, నక్క రవి, ఐలాపురం రవి, రామగిరి సాంభయ్య, గూడూరు, జూకల్లు, కరీంనగర్, నైన్‌పాక గ్రామాల భక్తులు, పూజారులు మియాపురం రమేష్ ఆచార్యులు, పెండ్యాల ప్రభాకరాచ్చార్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఐక్య కార్మిక ఉద్యమాల సారథి సిఐటియు



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మే30, (ప్రభాతవార్త)
దేశవ్యాప్తంగా కార్మిక హక్కుల పరిరక్షణ కోసం జరిగే ఐక్య కార్మికోద్యమాల సారధి సిఐటియు అని సంఘం జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. మంగళవారం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో సిఐటియు 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణ కన్వీనర్ కుమ్మరికుంట్ల నాగన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ.. 1970మే 30న సిఐటియు ఆవిర్భవించిందని ఆనాటి నుండి కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. పాలకవర్గాలు అవలంబిస్తున్న ప్రైవేటీకరణ, మతోన్మాద కుట్రలపై కార్మికులను చైతన్యపరిచేందుకు అనునిత్యం కృషిచేస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం లేబర్‌కోడ్‌లను తెచ్చి కార్మికులను కట్టుబానిసలుగా మారుస్తుందని విమర్శించారు. రాష్ట్రప్రభుత్వం హామాలి కార్మికులకు వెల్ఫేర్‌బోర్డు ఏర్పాటు చేయాలని, కనీస వేతనాలు తదితర సమస్యలపై ఉద్యమిస్తున్న కార్మికుల డిమాండ్‌లను నెరవేర్చాలని కోరారు. లేనిపక్షంలో కార్మికుల ఆగ్రహానికి గురికాకతప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు, నాయకులు వాసం దుర్గారావు, గట్టయ్య, యాకయ్య, వెంకన్న, కాంతి, నాగమ్మ, రవి, వెంకటనారాయణ, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో ఆవు మృతి

మహబూబాబాద్ రూరల్, మే30, (ప్రభాతవార్త)
ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్ తగిలి ఆవు మృతిచెందిన సంఘటన మండలంలోని జంగిలిగొండ గ్రామశివారు కేవ్లలతండా గ్రామపంచాయతీలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానిక రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన బాదావత్ పాండ్య అనే రైతుకు చెందిన ఆవు వ్యవసాయ భూమిలో మేత మేస్తున్న క్రమంలో అప్పటికే రెండు నెలల క్రితం వచ్చిన గాలిదుమారానికి చెట్టుకూలి విద్యుత్ తీగలపై పడగా ఆ తీగెలకు తగిలిన ఆవు అక్కడికక్కడే మృతిచెందిందని తెలిపారు. గతంలో తీగలు తెగిపడ్డాయని విద్యుత్‌శాఖ అధికారులకు పలుమార్లు తెలిపినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఈ సంఘటన చోటుచేసుకుందని తెలిపారు. మృతిచెందిన ఆవు విలువ సుమారు రూ.30వేలు ఉంటుందని రైతు పాండ్య ఆవేదనతో తెలిపారు.



## లోతట్టు కాలనీల్లో తక్షణమే చర్యలు చేపట్టాలి



వరంగల్ ప్రభాతవార్త మే 30:
చిన్నపాటి వర్షానికే గ్రేటర్ వరంగల్ లోని లోతట్టు కాలనీలు జలమయం అవుతున్నాయని వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు డిమాండ్ చేశారు. సోమవారం తెల్లవారు జామున చిన్నపాటి వర్షానికి 33, 39వ డివిజన్ సాకరాసికుంట నాలా కల్వర్టు నిర్మాణం దగ్గర ఇండ్లు మునిగాయని అన్నారు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చేసిన అభివృద్ధికి నిదర్శనంగా 33,39వ డివిజన్ మహారాజుల కాలనీలు జలమయం అయ్యాయని అన్నారు. ఈ శాఖరాసికుంట మురుకు కాలువల పక్కనే దళితుల ఇండ్లు ఉన్నాయని కల్వర్టు నిర్మాణం జాప్యం చేయడం వలన చుట్టూ రాళ్లు, మట్టి గడ్డలు, కూలగొట్టిన కాంక్రీట్ గడ్డలు, ఉండి నీరు పోలేక శాఖరాసికుంట ఎస్సీ కాలనీ చిన్న వర్షానికి ఇళ్లలోకి నీరు రావడం చాలా దారుణమైన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. పందులతో, పాములతో స్వైర విహారం చేస్తూ మురికి నీళ్లలో మగ్గుతున్న జనాలకు బాసటగా ఎవరు రాకపోవడం బాధాకరం అన్నారు. వర్షపు నీరు ఇళ్లలోకి రావడంతో 33, 39వ డివిజన్ లలో పని చేసే సఫాయి కార్మికులను పిలిపించి కల్వర్టు నిర్మాణం కోసం ఉంచిన దుంగలను తీసివేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 39, 33వ డివిజన్ స్థానికి వాసులు, పల్ల సాగర్, చింతా కుమార్, ప్రదీప్ పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలను పండుగలా నిర్వహించాలి



మరిపెడ, మే30, (ప్రభాతవార్త)
దశాబ్ది ఉత్సవాలను పండుగవాతావరణంలో నిర్వహించేలా పకడ్బంది ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూరకుమారి అన్నారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలోని ఎస్సి కమ్యూనిటి హాలులో వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మెప్మాసిబ్బందికి ఉత్సవాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 2 నుండి 22వరకు దశాబ్ది ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గడిచిన తొమ్మిది సంవత్సరాల్లో బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మరిపెడ మేజర్ గ్రామపంచయాతీ నుండి మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ అయినందున ప్రజలకు కలిగిన సౌకర్యాలు, పట్టణ ప్రగతిలో నిర్వహించబోయే కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషిచేసి దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వైస్‌చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, కమీషనర్ రాజు, వార్డు కౌన్సిలర్‌లు, కోఆప్షన్ సభ్యులు, మెప్మా ఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా ఉంటాం



మహబూబాబాద్, మే30, (ప్రభాతవార్త)
అకాల వర్షంతో పంటనష్టపోయిన రైతాంగానికి కాంగ్రెస్‌పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని జాతీయ ఆదివాసం కాంగ్రెస్ వైస్‌చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్ అన్నారు. మంగళవారం శనిగపురం ఐకెపి సెంటర్‌లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశానికి అన్నంపెట్టే రైతన్న కష్టించి పండించిన పంటను కొనలేని ఈ ప్రభుత్వం ఉంటే ఎంత లేకుంటే ఎంత అని తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్రప్రభుత్వం మిల్లర్లతో కుమ్మక్కై ఐకెపి సెంటర్‌లలో ధాన్యాన్ని కొనుగోలు చేయడంలేదని ఆరోపించారు. గత 45రోజుల నుండి ఐకెపి సెంటర్‌లలో రైతులు ధాన్యాన్ని తెస్తే కాంటా పెట్టే పరిస్థితి కూడా లేదన్నారు. అన్నంపెట్టే రైతన్న కన్నీరు కారిస్తే రాష్ట్రానికే మంచిది కాదని హితవుపలికారు. స్థానిక ఎమ్మెల్యే, సొసైటి డైరెక్టర్, ప్రజాప్రతినిధులు ఐకెపి సెంటర్‌లను వెంటనే సందర్శించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ భూక్య శ్రీనునాయక్, మాజి జెడ్పిటిసి సభ్యుడు జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఎస్టిసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్‌నాయక్, మాజి పట్టణ అధ్యక్షుడు ముల్లంగి ప్రతాప్‌రెడ్డి, ఒబిసి పట్టణ అధ్యక్షుడు వీరభద్రం, వాంకుడోతు రవి, దేవేందర్, విజయగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల కోసం పోరాడేది సిఐటియు

మామునూర్ ప్రభాతవార్త మే30:
ప్రజా సమస్యలపై కార్మిక హక్కుల కోసం పోరాడేది సిఐటియు జెండాయేని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి అన్నారు. సోమవారం సిఐటియు 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కమిటి నాయకులు గున్నాల ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎస్‌బిఐ కరీమాబాద్ బ్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన సిఐటియు జెండాను ముఖ్య అతిదిగా విచ్చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం కార్మికుల హక్కులను రోచుకునే దోపిడి వర్గలకు వ్యతిరేకంగా నిత్యం పోరాటం చేసే జెండా అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సరళీకృత ఆర్థిక విధానాలను ముందుకు తీసుకు వచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందని అన్నారు. పెట్టుబడి దారులకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాను తిరగదోడి అదాని అంబానిలకు లాభాలకోసం కార్మిక చట్టాలను అమలు చేసిందని కార్మికులు ఐక్యపోరాటాలకు ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి మీర్ షాజియా, జిల్లా కమిటి సభ్యులు ఉపేందర్, అప్పాజి, వాణి, శ్రామిక మహిళా కార్యదర్శి దివ్య తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## అంగన్‌వాడీ కేంద్రాలను తీర్చిదిద్దాలి

మహబూబాబాద్, మే30, (ప్రభాతవార్త)



మున్సిపాలిటి కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహకులు కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ తీర్చిదిద్దాలని సిడిపివో పి.డెబోరా అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని సిడిపివో కార్యాయలంలో ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో న్యూట్రిన్‌గార్డెన్ ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రాలల్లో ప్లాస్టిక్‌ను ఉపయోగించ రాదన్నారు. పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. చిరుదాన్యాలపై అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. జూన్‌మాసంలో పాఠశాలలు ప్రారంభమవుతున్నందున టీచర్లు పిల్లలను కేంద్రానికి వచ్చేలా, ఆటబొమ్మలు ఇతర సామాగ్రిని ఏర్పాటు చేయాలన్నారు. పౌష్టిక విలువలతో కూడిన ఆహారాన్ని పిల్లలకు అందించాలన్నారు. బాలామృతంప్లస్ ను పిల్లలకు అందించాలన్నారు. వచ్చేనెల నుండి కొడిగ్రుడ్లు గవర్నమెంట్ నెలలో మూడు దఫాలుగా సప్లై చేస్తుందని, ఒక్కో దఫాకు ఒక్కో రంగుతో కలిగిన గ్రుడ్లను సరఫరా చేయడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలపై ప్రత్యేక శ్రద్ద చూపాలని, ఏమరపాటుగా ఉండరాదని సూచించారు. ఈ సమావేశంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ డి.పద్మావతి, బ్లాక్ కోఆర్డినేటర్, బి. హర్ష, ఇంద్రానగర్‌సెక్టార్, మాధాపురం సెక్టార్‌ల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నివారణ మిషన్ ప్రారంభం



మహబూబాబాద్, మే30, (ప్రభాతవార్త)
మున్సిపాలిటిలో పారిశుద్ధ్య నివారణకై డిసిల్టింగ్ మిషన్‌ను మంగళవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డితో కలసి ప్రారంభించారు. మొదటగా మిషన్‌ను స్వతహాగా ఎమ్మెల్యే నడిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో డ్రైనేజిలలో పూడికతీత, పారిశుద్ధ్య నివారణకై 14వ ఆర్థికసంఘం నిధుల ద్వారా నూతన డిసిల్టింగ్ మిషన్‌ను రూ.23లక్షలతో కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటిల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెడుతుందన్నారు. పెరుగుతున్న జనాభా దృష్ట్యా పారిశుద్ధ్య పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. వర్షాకాలం సమీపిస్తున్న వేళ అంటురోగాలు ప్రబలకుండా చెత్తను వెంటనే తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, డిఈ ఉపేందర్, వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మార్నేని వెంకన్న, బిఆర్‌ఎస్ ఫ్లోర్‌లీడర్ చిట్యాల జనార్ధన్, కౌన్సిలర్లు, బారాస నాయకులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రుణాల పంపిణీలో డిఆర్డివోకు అవార్డు



మహబూబాబాద్, మే30, (ప్రభాతవార్త)
హైద్రాబాద్‌లో మంగళవారం 2022-23 సంవత్సరానికి సంబంధించి స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజిలో భాగంగా రుణాలు ఇప్పించడంలో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు గాను గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా చేతుల మీదుగా జిల్లా డిఆర్డివో సన్యాసయ్య అవార్డు అందుకున్నారు. ఇదే విభాగానికి అవార్డు అందుకోవడం ఇది రెండవసారి అని ఆయన పేర్కొన్నారు. అవార్డు అందుకోవడంతో జిల్లా కలెక్టర్ అభినందించారు.

# రైతులను రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట, మే 30, ప్రభాతవార్త



రైతులను రాజుగా చేయలన్నదే తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని జయపురం, బక్కతండ, బానుతండ, రాములు తండ,మంగళితండ, దాసుతండ,పోట్యాతండ,వంకాయ తండాల్లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా శంకుస్థాపనలు,ప్రారంభ కార్య క్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత రైతాంగ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రైతులకు అండగా నిలుస్తున్నారన్నారు. దీనిలో బాగంగానే వ్యవసాయానికి 24గంటల నిరంతర ఉచిత విద్యుత్, రైతులకు పెట్టబడి సహాయం రూ.10వేలు రెండు పంటలకు ఎకరాకొక్కంటికి ఇవ్వడమే కాకుండా, రైతులు పండించిన ధాన్యంను మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు.అదే విదంగా కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ వంటివి,పెన్షలు ఇలా అనేక సంక్షేమాలను అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు మందుల యాకయ్య,మంక్తీ,జాటోతు సురేష్, భారాస మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు మేర్గు శంకర్ గౌడ్, ఎంపిటీసి సభ్యురాలు మంజూష, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు వంశీ నాయక్, వీరన్న, అర్ఎస్ఎస్ జిల్లా కమిటీ సభ్యులు తోట సురేష్,విద్యుత్ ఏఈ పాండు, సూపరిన్‌డెంట్ ధర్మయ్య,ఏపిఓ భూపాల్ రెడ్డి,ఎంపిఓ సోంమ్లా నాయక్,నాయకులు నరసింహారెడ్డి, సత్తిరెడ్డి, రావుల శ్రీను, కోటియా,బిక్షం, లింగారెడ్డి తోపాటు పలువురు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థలో పిఆర్‌టియు కృషి అమోఘం

తొర్రూరు రూరల్, మే 30, ప్రభాతవార్త




ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుటకు పిఆర్‌టియు చేస్తున్న కృషి అమోఘం అని పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు పింగిళి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలశాఖ ఆధ్వర్యంలో సంఘం మండల అధ్యక్షుడు విప్లవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఎస్.ఎస్.సి ఉచిత వేసవి శిక్షణ ముగింపు కార్యక్రమంలో డిఈవో రామారావుతో కలసి ఆయన మాట్లాడుతూ.. వేసవిలో అందరు వినోద, విహార యాత్రలు చేస్తుంటారు కాని పిల్లల కోసం సమయాన్ని కేటాయించి ముందస్తుగా విద్యార్థులను సన్నదులను చేసిన ఉపాద్యాయులను అభినందించారు. సబ్జెక్టు ఉపాద్యాయులను సమన్వయ పరుస్తూ క్యాంప్ ఇంచార్జ్‌గా వ్యవహరించిన మండలశాఖ ప్రధాన కార్యదర్శి పులి ముత్తిలింగంను అభినందించారు. విద్యార్థిని విద్యార్థులు కూడా ఈ చక్కటి అవకాశాన్ని ఉపయోగించుకొని భవిష్యత్తులో రాణించాలని, ప్రపంచంలో ప్రతి మనిషికి భగవంతుడు 24గంటల సమయాన్ని ఇచ్చాడని ఎవరైతే సమయాన్ని సద్వినియోగం చేసుకుంటారో వారే విజేతలుగా నిలుస్తారన్నారు. చదువుతో ఉన్నత శిఖరాలను అదిరోహించవచ్చని అందుకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్, అబ్దుల్‌కలాం, జ్యోతిరావుపూలే వంటి వారు ఆదర్శం అన్నారు. ఈ శిక్షణ శిభిరం నిర్వహణకు సహకరించిన దాతలు సంకా బద్రినారాయణ, గంగిశెట్టి రమేష్‌కుమార్, పల్లా వేణుమాధవరెడ్డి, భూసాని సోమయ్య, శ్రీనివాస్‌రెడ్డిలను ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా విద్యార్థులకు బోధించిన ఉపాద్యాయులు ఎల్.యాదవరెడ్డి, శివకుమార్, అశోక్, సురేష్, రమేష్‌కుమార్, జయపాల్‌రెడ్డి, నరేందర్‌లను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ, ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, ఎఎంవో బుచ్చయ్య, ఇన్నారెడ్డి, వెంకన్న, రమేష్, వి.రమేష్, యాకయ్య, వసుందర్, బివి రావ్, వెంకటేశ్వర్లు, నాగయ్య, ఎం.వెంకన్న, యుగేందర్‌రెడ్డి, ఎర్ర పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ధి ఉత్సవాలను జయప్రదం చేయాలి

తొర్రూరు రూరల్, మే 30, ప్రభాతవార్త



రాష్ట్రప్రభుత్వం జూన్ 2నుండి 22 వరకు చేపడుతున్న రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్‌లు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిపై గ్రామాలల్లో చర్చ జరిగేలా ఉత్సవాలు నిర్వహించాలన్నారు. రాష్ట్రం వచ్చాక గ్రామాల్లో వేగంగా అభివృద్ధి జరిగిందన్నారు. రైతులకు 24గంటల విద్యుత్, రైతుబంధు, రైతుభీమా వంటి అనేక రైతు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారిలో చైతన్యం నింపాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో దశాబ్ధి ఉత్సవాలను పండగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపిడివో కుమార్, వైస్ ఎంపిపి శ్యాంసుందర్‌రెడ్డి, ఎంపివో గౌస్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్‌లోని సంజయ్ నగర్‌లో పట్టణ ప్రగతి 20లక్షల నిధులతో చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణానికి కార్పొరేటర్ పెద్దెల్లి తేజశ్వి ప్రకాష్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఆదర్శ డివిజన్‌గా 11వ డివిజన్‌ను నిలపడమే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో గడ్డం లింగయ్య, పొట్ల మల్లయ్య, గడ్డం రాజేష్, బండారి రవి తదితరులున్నారు.

# హజ్ యాత్రికుల వాక్సినేషన్ కేంద్రాన్ని సందర్శించిన నగర మేయర్

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:



తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ, హజ్ సొసైటి, గ్రేటర్ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వరంగల్ వారి సహకారంతో 22వ డివిజన్లోని అబ్బూస్ ఫంక్షన్‌హాల్లో హజ్ యాత్రికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని, వాక్సినేషన్ కేంద్రాన్ని నగర మేయర్ గుండు సుధారాణి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా హజ్ యాత్రికులకు వాక్సినేషన్ స్వయంగా మేయర్ వేయడంతో పాటు హజ్ యాత్రికులను పూలమాలతో సంత్కరించి మేయర్ శుభాకాంక్షలు తెలిపారు. సౌదీ అరేబియా ఆదేశించిన సాధారణ టీకాలు, తీసుకోవడానికి నమోదు చేసుకొన్న యాత్రికుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లా కేంద్రాల్లో టీకాలు వేయడం ఆరోగ్య పరీక్షా శిబిరాలు ఏర్పాటు చేసిందని తెలిపారు. మంగళవారం శిబిరంలో వరంగల్ భూపాలపల్లి జిల్లాలకు సంబంధించిన సుమారు 100 మందికి టీకాలు వేయడం ఆరోగ్య పరీక్షలు చేయడం జరిగిందని మేయర్ తెలిపారు. కార్యక్రమంలో ఉప మేయర్ రిజ్వాన షమీంమసూద్, కార్పొరేటర్లు, బస్వరాజు, కుమారస్వామి, పుర్ఖాన్, జిల్లా ఇమ్మునైజాషన్ అధికారి డా.మధుసూదన్, రాష్ట్ర హజ్ కమిటీ కోఆర్డినేటర్ ఇర్ఫాన్ ఉల్‌హాక్ వరంగల్ జిల్లా హజ్ కమిటీ అధ్యక్షులు ఘూజి సర్వర్, మోహయుద్దీన్, దర్గా పీఠాధిపతులు ఖుస్రోపాషా, నవిద్‌బాబా తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## కేసీఆర్ కిట్ పంపిణీ

దంతాలపల్లి, మే 30, ప్రభాతవార్త



మండలంలోని దాట్ల గ్రామానికి చెందిన సంజనకు మంగళవారం కేసీఆర్ కిట్ పంపిణీ చేసినట్లు వైద్యురాలు చైతన్య తెలిపారు. దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో దాట్ల గ్రామానికి చెందిన సంజన ప్రసవం కాగా తల్లి,బిడ్డ ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు. డిశార్చి అవుతున్నందున ఆమెకు కేసీఆర్ కిట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం సుభద్ర, నర్మద, స్వప్న, రజిత తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్‌ఓలు ఇంటింటి సర్వే నిర్వహించాలి

ఇనుగుర్తి, మే 30, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరుగబోయే సాధరణ ఎన్నికలకు కొత్త ఓటర్లను నమోదు చేసుకునేందుకు బిఎల్‌ఓలు ఇంటింటి సర్వే నిర్వహించాలని తహశీల్దార్ ఎండి అబిద్ అలీ అన్నారు. మంగళవారం బూత్ లేవల్ అధికార్లకు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అవగాహాణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 18సంవత్సరాలు నిండిన యువతి యువకులకు ఓటుహాక్కు నమోదు చేసుకోవాలని,పేరులో కానీ, ఇంటి నెంబర్లలలో కానీ ఏమైన సమస్యలు ఉంటే బిఎల్‌ఓలు సరిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నరసింహరావు, విఅర్ఏలు,బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

## వినియోగదారులను మోసం చేస్తే చర్యలు తప్పవు

తొర్రూరు రూరల్, మే 30, ప్రభాతవార్త



వినియోగదారులను తూనికలు, కొలతలు తదితర విషయాల్లో మోసం చేస్తే చర్యలు తప్పవని జిల్లా తూనికలు, కొలతలశాఖ అధికారి విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం డివిజన్‌కేంద్రంలోని రిలయన్స్ మార్ట్, బేకరీలు, ఎలక్ట్రానిక్, ఫర్టిలైజర్, శానిటరి షాపులలో వినియోగదారుల సమాచార కేంద్రం ఇంచార్జీ వింజమూరి సుధాకర్‌తో కలసి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ షాపుల నిర్వహకులు వినియోగదారులను మోసం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకొని షాపులను సీజ్‌చేస్తామన్నారు. సాయిఅయ్యంగార్ బేకరి, రాందేవ్, మహదేవ్ ఎలక్ట్రికల్ షాపులల్లో గడువు ముగిసిన వస్తువులను అమ్మడంతో వారిపై రూ.20వేల జరిమానా విదించినట్లు చెప్పారు. తూకాల్లో మోసాలు చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ తనిఖీల్లో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ప్రజాగర్జనను జయప్రదం చేయాలి

కేసముద్రం, మే 30, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ ఆధ్వర్యంలో జూన్ 4న కొత్తగూడెంల నిర్వహించే ప్రజా గర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆపార్టీ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్ కోరారు. ప్రజాగర్జన బహిరంగ సభ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ సందర్భంగా కేసముద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ మతోన్మాదాన్ని ప్రోత్స హిస్తూ ప్రజాసంక్షేమాన్ని గాలికి వదిలేసిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరచిన విధంగా బయ్యారం లో ఉక్కు ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన యూనివర్సిటీ, కాజీపేటలో ర్వేలే కోచ్ ఫా క్టరీ ఏర్పాటు విశయంలో కేంద్రం నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శిస్తున్నదన్నారు. దేశ ప్రజలకు చెందాల్సిన జాతి సంపదను బడా వ్యాపారుల చేతుల్లో పెట్టే ప్రయత్నం చేస్తున్నదన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం వల్ల ఉపాధి, ఉద్యోగ భద్రత కరవవుతున్నదన్నారు. నోట్ల రద్దు వల్ల సామాన్య ప్రజలకు ఒరిగిందేమీలేదన్నారు. కార్మిక చట్టాల సంస్కరణ పేరుతో కార్మికులను మళ్లీ బానిసలుగా మార్చే ప్రయత్నం జరుగుతున్నద న్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఎన్.అశోక్‌స్టాలిన్, కాను సాయి చరణ్, జూకంటిరవి, చొప్పరి శరత్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుల నియామకం



తాడ్వాయి ప్రభాతవార్త:

మండల కేంద్రంలో మంగళవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ నిర్ణయం మేరకు తాడ్వాయి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీసీ సెల్ మండల అధ్యక్షులుగా కాల్వపల్లి గ్రామానికి చెందిన యాషాదపు మల్లయ్యని, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులుగా నర్సాపూర్(బందాల) గ్రామానికి చెందిన మంకిడి ప్రశాంత్‌లను నియమించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

## అభయాంజనేయ స్వామి విగ్రహం ప్రారంభం

### హాజరైన ఎమ్మెల్యేలు సీతక్క, చల్లా ధర్మారెడ్డి

ములుగు, మే 29, ప్రభాతవార్త :

ములుగు మండలంలోని మహ్మద్ గౌస్ పల్లె గ్రామ సమీపంలోని సహ్యాద్రి స్టోన్ క్రషర్స్ ఆధ్వర్యంలో జాతీయ రహదారిని ఆనుకొని ఏర్పాటు చేసిన శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ములుగు ఎమ్మెల్యే సీతక్క, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పూజారులు వేద మంత్రోచ్ఛరణలు జరిపి విగ్రహావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సహ్యాద్రి స్టోన్ క్రషర్స్ యజమాని రఘుపతి రెడ్డి, సర్పంచ్ గోల్కొండ శైలజ సురేష్, ఉపసర్పంచ్ తిప్పాని కిషన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు చింతనిప్పుల బిక్షపతి, వంగ రవి యాదవ్, మేకల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడకు సరికొత్త ఆధ్యాత్మిక శోభ

- సుందరంగా ముస్తాబైన నంది కమాన్ కూడలి...
- అభివృద్ధి చేసిన ఫోటోలను తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేసిన మంత్రి కేటిఆర్
- జిల్లా కలెక్టర్‌కు మంత్రి కేటిఆర్ ప్రశంస

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడకు సరికొత్త ఆధ్యాత్మిక శోభ చేకూరింది. నంది కమాన్ కూడలి, కొండగట్టు జంక్షన్‌ను జిల్లా కలెక్టర్ మార్గదర్శనం మేరకు మున్సిపల్ అధికారులు సుందరంగా ముస్తాబు చేశారు. ఇటీవలే అభివృద్ధి చేసిన నంది కమాన్ కూడలి ఫోటోలను మంత్రి కేటిఆర్ తన ట్విట్టర్ ఖాతాలో మంగళవారం పోస్ట్ చేశారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడలోని శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయానికి సరికొత్త ఆధ్యాత్మిక శోభ నంది జంక్షన్ మీకు స్వాగతం పలుకుతోంది.. అంటూ మంత్రి కేటిఆర్ తన ట్విట్టర్, ఫేస్‌బుక్‌లో సదరు ఫోటోలను పోస్ట్ చేశారు. గుడ్ జాబ్ కలెక్టర్ అనురాగ్ జయంతి అంటూ మంత్రి కేటిఆర్ అభినందించారు.

## ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ పట్టణంలో సిఐటియు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ వేములవాడ పట్టణ కార్యదర్శి పందుల మల్లేశం సిఐటియు జెండా ఎగురవేశారు. అనంతరం యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుర్రం అశోక్ మాట్లాడుతూ 1970 మే 30న సిఐటియు ఆవిర్భవించిందని అప్పటి నుండి భారత దేశంలో కార్మిక వర్గానికి కనీస వేతనాలు అమలు సమాన పనికి సమాన వేతనం కొరకు అనేక పోరాటాలు చేసి కార్మికులకు న్యాయమైన హక్కులకోసం పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు దొబ్బల లచ్చయ్య, సహాయ కార్యదర్శి సావనపెల్లి శ్రీను, నాయకులు పిట్టల శంకర్, బొట్టు శ్రీనివాస్, జంగ రాజు, శ్రీకాంత్, వావిలాల మమత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి గ్రామంలోని వడ్డెర కాలనీకి చెందిన ఓ బాధిత కుటుంబానికి ఆర్ఎంపి వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ ఆర్థికసాయం చేశారు. వడ్డెర కాలనీకి చెందిన గుంజె రాములు గంగవ్వలు నివాసం ఉంటున్న గుడిసె ప్రమాదవశాత్తూ కరెంటు తీగలు ఆనుకొని దగ్ధం అయింది. దీంతో వారి దీనస్థితి గురించి తెలుసుకున్న డాక్టర్ శ్రీనివాస్ తనవంతు సాయంగా బియ్యం, వంట సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి దాతలు ఎవరైనా స్పందించి తమవంతు సాయం చేయాలని కోరారు. ఆర్థికసాయం అందించిన డాక్టర్ శ్రీనివాస్ బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కార్మికుల హక్కుల కోసం సిఐటియు కృషి

కేసముద్రం, మే 30, ప్రభాతవార్త

కార్మికుల హక్కుల కోసం సిఐటియు నిరంతరం కృషి చేస్తున్నదని ఆ సంస్థ మండల కార్యదర్శి జల్లె జయరాజ్ అన్నారు. సిఐటియు 53వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం కేసముద్రం విలేజ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయరాజ్ సిఐటియు జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలరాసే ప్రయత్నం చేస్తున్నదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర ధరలు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి రవికుమార్, సోమారపు ప్రశాంత్, పొలెపాక రమేష్, బానోతురాము, సోమారపు సామ్యూల్, పాల్వాయి జయమ్మ, అంజమ్మ, శాంతి, మౌనిక, జాషువా, ముత్తమ్మ, విక్టర్‌పాల్, లక్ష్మి పాల్గొన్నారు.

## సిఐటియు ద్వారానే ఉద్యోగ కార్మికుల హక్కులు సాధ్యం

నెక్కొండ, మే 30, ప్రభాతవార్త



తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియను (సిఐటియు) అనుబంధం నెక్కొండ సిఐటియు 53వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలో చాగంటి వెంకటయ్య యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెండా ఆవిష్కరణ చేశారు. చాగంటి వెంకటయ్య మాట్లాడుతూ సిఐటియు పుట్టిన రోజు 1970 మే 30 సందర్భంగా సిఐటియు జెండా ఆవిష్కరణ చేసుకోవడం జరిగిందని ఇప్పటికి 53వ సంవత్సరాలు పూర్తి చేసుకున్నామని సిఐటియు కార్మికులను ఐక్యం చేసి సంఘం నిర్మాణం చేసి పోరాటాల దిశగా ముందుకెళుతూ ఉద్యోగ కార్మికుల హక్కుల కోసం నిర్విరామమైన పోరాటం చేస్తుందని అందుకు హక్కులు సాధించుకోగలుగుతున్నామని ఐక్య పోరాటాల నినాదంతో రాష్ట్రంలో అనేక కార్మిక సంఘాలు ఉద్యోగ భద్రత సాధించుకున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో భూక్య నరేష్, మండల అధ్యక్షులు చెలకపల్లి వీరస్వామి, మండల ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షులు ఈదులూరు సాయిలు, మీరు మదర్, ఈదునూరి బిక్షపతి, ఎస్ యాకయ్య, బిఆదిరెడ్డి వి.నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపి



నల్లబెల్లి, మే 30, ప్రభాతవార్త

నల్లబెల్లి మాజీ ఎంపిపి బానోతు సారంగపాణి తల్లి బానోతు కోమ్లీ ఇటీవల మృతిచెందడంతో ఆ మృతురాలు కుటుంబాన్ని నారక్కపేట గ్రామంలో మహబూబాబాద్ మాజీ ఎంపి సీతారామ్‌నాయక్ మంగళవారం పరామర్శించడంతో పాటు ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం మృతురాలు చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వీరి వెంట నాయకులు వక్కల తిరుపతి, మోర్తాల రామారావు, రాజేశ్వర్‌రావు, తదితరులు ఉన్నారు.

## ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి. కిరణ్

ములుగు, మే 30, ప్రభాతవార్త :

ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి. కిరణ్ అన్నారు. ములుగు జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశం మంగళవారం సాదు రాకేష్ అధ్యక్షతన జరుగగా కార్యదర్శి టి.ఎల్ రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు విద్యా సంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు.

# ప్రగతిని చాటేలా జిల్లాలో పండుగ వాతావరణం ఉండాలి



## ఘనంగా దశాబ్ధి వేడుకలు నిర్వహించాలి

## స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్

**ములుగు, మే 30, ప్రభాతవార్త :**
ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ములుగు జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందని, ఈ అభివృద్ధిని చాటేలా పండుగ వాతావరణంలో ఘనంగా దశాబ్ది వేడుకలు జరుపాలని స్త్రీ,శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ములుగు జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం ఆమె కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య, ఐటిడిఏ పీఓ అంకిత్, ఎస్పీ గౌస్ ఆలం, డిఎఫ్ఓ రాహుల్ జాదవ్, జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఇరిగేషన్ సీఈ విజయ భాస్కర్ రావు, జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి లతో కలిసి రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల ఏర్పాట్లపై సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాదించి 9 సంవత్సరాల స్వయం పాలన పూర్తి చేసుకొని 10 వ సంత్సరంలోకి అడుగుపెడుతున్నందున జూన్ 2 నుండి 22 వ తేదీ వరకు 21 రోజులు వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ప్రజలకు త్రాగునీరు, విద్యుత్ వంటి కనీస వసతులు కూడా లేకుండా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 9 సంవత్సరాల పాలన ముగిసే నాటికి అన్ని రంగాల్లో సమూల మార్పు వచ్చిందని తెలిపారు. నీటి పారుదల రంగంలో సాధించిన ప్రగతికి ప్రపంచ వ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తాయని, కరెంట్ కష్టాలతో ఇబ్బంది పడ్డ తెలంగాణలో నేడు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. నీటిపారుదల రంగం, విద్యుత్ రంగంలో సాధించిన విజయాల కారణంగా సాగు విస్తీర్ణం పెరిగిందని, భారీ స్థాయిలో వరి పంట పండుతుందని ఆమె తెలిపారు. గతంలో ప్రభుత్వం వైద్య రంగంపై ఉన్న అపోహలను తొలగిస్తూ ప్రజలకు భరోసా కల్పించేలా వైద్య రంగం అభివృద్ధి చేశామని, ప్రతి జిల్లాలో వైద్య కళాశాల ఏర్పాటు, మాతా శిశు సంరక్షణ ఆసుపత్రులు, డయాలసిస్ కేంద్రాలు, డయాగ్నోస్టిక్ హబ్, బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాలు ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు మంత్రి సత్యవతి రాథోడ్ వివరించారు. కేసిఆర్ కిట్, కంటి వెలుగు లాంటి అద్భుతమైన కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేశామని తెలిపారు. విద్యారంగం, గ్రామీణాభివృద్ధిలో అద్భుతమైన ప్రగతి సాధించామని, గ్రామీణ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డులలో తెలంగాణ రాష్ట్రం అధిక సంఖ్యలో అవార్డులు వచ్చాయని ఆమె వివరించారు. ములుగు జిల్లా కు మూడు కోట్లు నగదు బహుమతి పొందినందుకు జిల్లా యంత్రాంగం అభినందనీయులని తెలిపారు. సిఎం కేసిఆర్ నాయకత్వంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సమన్వయంతో పనిచేయడం వల్ల ప్రతి రంగంలో తెలంగాణ అద్భుత ఫలితాలు సాధించిందని, మన ప్రగతిని నలుదిక్కులా ఘనంగా చాటుతూ పకడ్బందీగా దశాబ్ధి ఉత్సవాలు నిర్వహించాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రతి మండలంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు సమావేశ నిర్వహణను రెండు రోజుల్లో పూర్తి చేయాలని తెలిపారు. పోడు రైతుల కల నెరవేరే సమయం ఆసన్నమైందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పోడు భూముల పట్టాలని ఇస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగాక 800 ఏళ్ల చరిత్ర ఉన్న రామప్ప దేవాలయానికి ప్రపంచ వారసత్వ గుర్తింపు లభించిందని, రామప్ప సరస్సు రిజర్వాయరుగా మారిందని తెలిపారు. మేడారం జాతరకు 100 కోట్ల రూపాయలు కేటాయిస్తూ సకల సౌకర్యాలు కల్పిస్తున్న ఘనత సీఎం కేసిఆర్ దేనని అన్నారు. ములుగు జిల్లాలో 300 మందికి ఇండ్ల పట్టాలు పంపిణీ చేయనున్నట్లు ఆమె వివరించారు. ఇంటర్మీడియోట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ములుగు జిల్లా మొదటి స్థానంలో నిలిచేందుకు కృషి చేసిన విద్యాశాఖ అభినందనీయులని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు చొరవతో జిల్లాలో 52 కోట్లతో మెడికల్ కాలేజి ఏర్పాటు కాబోతుందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం కట్టుదిట్టంగా వేడుకలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి మండలంలో ఎంపీడీఓ, తహసీల్దార్, ఎంపీఓల ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకాల క్రింద లబ్ధి చేకూరిన లబ్దిదారుల వివరాలు గ్రామాల వారిగా నివేదిక తయారు చేయాలని సూచించా రు. సంక్షేమ సంబురాలు సందర్భంగా గొర్రెల పంపిణీ రెండవ విడత ప్రారంభిస్తామని తెఇపారు. ప్రస్తుతం సాధించిన విజయాలు అర్థమయ్యేలా ప్లెక్సీలు ఏర్పాటు చేయాలని, రైతు దినోత్సవం సందర్భంగా రైతులకు చేసిన మేలు వారికి కల్గిన లబ్ది వివరాలను గ్రామాల వారీగా ఫెక్సీలు, పోస్టర్లు రైతు వేదికలతో పాటు గ్రామాల్లోని ముఖ్య ప్రదేశాల్లో ప్రదర్శించాలని అన్నారు. సాగునీటి దినోత్సవం సందర్భంగా గతంలో ఉన్న ఆయకట్టు, ప్రస్తుత పరిస్థితి, అదనపు తూములు, చెరువులు, చెక్ డ్యాంలు సంపూర్ణ సమాచారం అందించాలని తెలిపారు. పల్లె ప్రగతిలో భాగంగా గ్రామాలలో జరిగిన అభివృద్ధిపై నాడు-నేడు పరిస్థితుల ఫొటోలు ప్రదర్శించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ సకినాల భవానీ, గై రుద్రమ దేవి అశోక్, పాయం రమణ, తల్లాడ పుష్పలత, కో ఆప్షన్ సభ్యులు రియాజ్ మీర్జా, వలీయాబీ, ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుదీర్ యాదవ్, జడ్పీ సీఈఓ ప్రసూన రాణి, డిఆర్డిఓ నాగపద్మజ, డిఎస్ఓ అరవింద్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి డా. అప్పయ్య, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ ప్రేమలత, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డిసీఓ సర్ధార్ సింగ్, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ తుల రవి, జిల్లా వ్యవసాయాధికారి గౌస్ హైదర్, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీనివాస్, డీఈఓ పాణిని, డిపిఓ వెంకయ్య, డిడబ్ల్యుఓ ప్రేమలత, తహసీల్దార్లు ఎం. సత్యనారాయణ స్వామి, శ్రీనివాస్, మంజుల, నాగరాజు, ఎంపీడీఓ ఇక్బాల్, ఎంఈఓలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలల్లో ఎక్కడి ధాన్యం అక్కడే

## జూన్‌మాసం వచ్చినా పూర్తికాని కాంటాలు

## అకాల వర్షాలతో లబోదిబోమంటున్న రైతులు

## ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం ఎవరిది

## కొనుగోలు చేయాలంటూ రోడ్డెకుతున్న రైతన్నలు



**మహబూబాబాద్ రూరల్, మే30, ప్రభాతవార్త**
ఆరుగాలం కష్టపడి దేశానికి అన్నంపెట్టే రైతన్నకు ఈ యెడాది కష్టాలు మొదలైయ్యాయి. యాసంగి సాగుచేసిన పంట జూన్‌మాసం వచ్చినప్పటికీ కొనోగోలు కేంద్రాలల్లో ఇంకా ధాన్యం కాంటాలు పెట్టక ఎక్కడ పోసిన వడ్ల రాశులు అక్కడే ఉన్నాయి. ఒక పక్క రుతుపవనాలు వస్తున్న క్రమంలో ఇంకా ధాన్యం కొనుగోళ్లను చేపట్టడంలో నిర్లక్ష్యం ఎవరిదనే వాదనలు వ్యక్తం అవుతున్నాయి. సకాలంలో లారీలు, గొనెసంచులు తెప్పించి హామాలీల ద్వారా త్వరితగతిన వారం రోజుల్లోగా ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని కంటాలు పెట్టి మిల్లర్లకు తరలించాలని రైతులు వేడుకుంటున్నారు. ధాన్యం కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం ఉండడం వల్ల మేము పండించిన పంట నీటిపాలు అవుతాయోమో అనే ఆందోళనతో రైతులు రోడ్డెకుతున్నారు. ఇప్పటికీ మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలల్లో ప్రాథమిక సహకార సంఘం, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో ధాన్యం రాశులు భారీమొత్తంలో కాంటాలు పెట్టక అలాగే ఉన్నాయి. గతంలో అధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని చెప్పి గత కొద్దిరోజుల క్రితం కురిసిన అకాల వర్షాలకు కొన్నిచోట్ల ధాన్యం మొలకలు రాగా ఇప్పుడు తేమ, తాలు ఇతర కారణాలు చెప్పి కొనుగోలు చేయడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు. మరోపక్క లారీల కొరతతో ఇబ్బందులు పడుతున్నామని ఒకవేళ లారీ లోడు చేసి మిల్లర్లకు పంపిస్తే లోడు దింపడానికి సుమారు వారం రోజులు పడుతుందని అక్కడే పడిగాపులుకాస్తూ ఉండడం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం చూపితే రైతులు వచ్చే వర్షాలకు పూర్తిగా నష్టపోక తప్పదని ఇప్పటికైనా అధికారులు వారం రోజుల్లోగా ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని కంటాలు పెట్టి మిల్లర్లకు తరలించి రైతులను ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# రుణ ప్రగతి లక్ష్యాలు సాదించాలి

**మహబూబాబాద్, మే30, ప్రభాతవార్త**
నిర్ధేశించుకున్న రుణప్రగతి లక్ష్యాలను నిర్ణిత వ్యవధిలో సాదించేందుకు బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో కృషిచేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. మంగళవారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశమందిరంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. పంట రుణాల లక్ష్యాల సాదింపులో 95శాతం ప్రగతి సాదించడంపట్ల అభినందిస్తూ రుణాలను సాద్యమైనంత మేరకు రైతులకు ఆయా సీజన్‌లలో సకాలంలో అందిస్తే ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. జిల్లాలో కోళ్ల పరిశ్రమ, పాడిపరిశ్రమ నెలకొల్పుకునేందుకు అవకాశాలు ఉన్నందున బ్యాంకు అధికారులు రుణాలు మంజూరులో కృషిచేయాలన్నారు. జిల్లాలో ధాన్యం నిలువకు రైస్‌మిల్లులు, గోదాములు మిర్చి,పత్తి నిల్వలకు కోల్డ్‌స్టోరేజ్‌ల కొరత ఉందని, ఔత్సాహికులను ప్రొత్సహించి గోదాములు నిర్మించేందుకు రుణాలు మంజూరు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పోడుపట్టాల పంపిణీ త్వరలోనే చేపట్టబోతున్నామని గతంలో 8వేలకు పైగా మాత్రమే ఉండేవని ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు 24వేల మంది అటవీహక్కు పత్రాలు పొందుతున్నందున వ్యవసాయ సేద్యంలో అధికమొత్తంలో రుణాలు ఇచ్చి ప్రొత్సహించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో నాబార్డ్ ఎజిఎం చంద్రశేఖర్, ఆర్బిఐ ఎజిఎం వైబవ్‌వ్యాస్, ఎస్‌బిఐ ఆర్.ఎం అబ్దుల్‌రహీం, ఎపిజివిబి శ్రీధర్, లీడ్‌బ్యాంకు మేనేజర్ సత్యనారాయణమూర్తి, అధికారులు సూర్య నారాయణ,సుధాకర్,బాలరాజు,సత్యనారాయణ,విజయ పల్గొన్నారు.



## పొగాకు ఉత్పత్తులు సేవించడం వలన

# ప్రాణాంతక రోగాలు

## సిగరెట్, గుట్కా వద్దు జీవితమే ముద్దు

## జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. అల్లెం అప్పయ్య

## జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. మంకిడి వెంకటేశ్వర్లు

**ములుగు, మే 30, ప్రభాతవార్త :**
పొగాకు ఉత్పత్తులు సేవించడం వలన 40 శాతం అసంక్రమిత వ్యాధులైన క్యాన్సర్, నోటి క్యాన్సర్, త్రోట్ క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, కార్డియోస్కులరీ డిసీజెస్, గుండె పోటు, క్షయ, ఊపిరితిత్తులకు సంబంధిన, శ్వాసకోశ వ్యాధులు, ఆస్తమా, స్కిన్ క్యాన్సర్ తదితర వ్యాధులు సోకుతాయని జిల్లా వైద్యాధికారి డా. అల్లెం అప్పయ్య తెలిపారు. ఈ నెల 31వ తేదీ బుధవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రతి సంవత్సరం 13.5 లక్షల మరణాలు పొగాకు సేవనం వలన చనిపోతున్నారని అన్నారు. పొగాకు ఉత్పత్తులు బీడీలు, సిగరేట్‌లు, చుట్టలు, హుక్కా లాంటివి తీసుకోవటం వలన వ్యాధులు సోకుతాయని, బహిరంగ ప్రదేశాల్లో సేవించడం వలన ఇతరుకు కూడా వ్యాధులు సోకుతాయని, ప్రధానంగా లంగ్ క్యాన్సర్ బారిన పడతారని, గుండెకు సంబంధించిన వ్యాధులు, సిఓపిడి లాంటి డీసీజెస్ వస్తాయని తెలిపారు. 2016-17 లో తెలంగాణలో గ్లోబల్ అడల్ట్ టొబాకో సర్వే వారు నిర్వహించిన సర్వే ద్వారా 19.3 శాతం వయోజనులకి పొగ త్రాగే వారి నుండి పీల్చిన వారికి వ్యాధులు సంక్రమిస్తున్నాయని తెలిపారు. గర్భిణీ స్త్రీలు పొగ త్రాగటం వలన రక్తహీనత, బరువు తక్కువ ఉండే బిడ్డ పుట్టడం, జరుగుతుందని అన్నారు. సిగరెట్టు, తంబాకు వినియోగించడం వలన వచ్చేది వ్యాధి అని దానిని మానుకోవడం తో కుటుంబంలో అందరు సంతోషంగా ఉంటారని తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్ డా. మంకిడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో ఎవరైనా చుట్ట, బీడీ, సిగరేట్ త్రాగితే వారు చట్ట ప్రకారం శిక్షార్హులని ఆయన అన్నారు. ఎవరు కూడా పొగాకు ఉత్పత్తులను అమ్మకూడదని, ఒకవేళ అమ్మినట్లయితే వారు చట్ట ప్రకారం శిక్షకు గురవుతారని ఆయన తెలిపారు.

